Baswa Appa Rao.

24 పేజీలు THE LARGEST CIRCULATED TELUGU FILM FORTNIGHTLY 15-1-71 50 పైసలు

కాగడా

రౌడీరాణి తర్వాత విజయలలితలో మార్పు

దెబ్బకు దెబ్బ తీస్తాం - నిర్మాతల కుల పెద్ద!

పాత తారల రాజకీయాలు: కొత్తవారి దాసోహం

శ్రీకృష్ణ విజయం: ఎన్. టి. ఆర్. ప్రోత్సాహం:

అందాలు చూపిస్తే తప్పేమిటి - కనకదుర్గ



మరో దేవదాసు: ఎ. ఎన్. ఆర్. జవాబు

ఏమిటి గమ్యం? ఎక్కడికి పోతున్నాం??

కాట్రగడ్డ నరసయ్య (నవయుగ)

1970లో 64 తెలుగు చిత్రాలు విడుదలయాయి. ఇవి మూడున్నర కోట్లతో నిర్మింపబడ్డాయి. ఇందులో విజయవంతమైన చిత్రాలు పెద్ద బడ్జెట్ గలవి 7, చిన్న బడ్జెట్ గలవి 11. ఈ సంవత్సరం ప్రభుత్వానికి పన్నుల రూపేణా తెలుగు సినిమా పరిశ్రమ నుండి రు. 3½ కోట్లు జమ అయింది. అంటే ఆంధ్ర ప్రాంతంలోని ధియేటర్లలో సుమారు రు. 11 కోట్లు వసూలు అయిందన్నమాట. ఒకటిన్నర కోట్లు ఇతర ప్రాంతాల నుంచి వచ్చింది. అంటే నిర్మాతలకు సుమారు రు. 3 కోట్లు వరకు లభించిందని చెప్పుకోవచ్చు.

నిర్మాణ రంగంలో 1969లో ఎంతమంది కొత్తవారు ప్రవేశించారో 1970లో కూడా అంతమంది కొత్త వారూ ప్రవేశించారు. ఈ సంవత్సరం నిర్మాతలు దాదాపు మూడున్నర కోట్ల రూపాయలూ పంపిణీ శాఖ రు. 2 కోట్లు పెట్టుబడి పెట్టడము జరిగింది. పరిశ్రమలోకి పెట్టుబడులు యీ సంవత్సరం అధికంగా వచ్చాయి. అయితే అధిక భాగము ప్రదర్శన శాఖలోకి ప్రవేశించినట్లు తేలుతోంది.

మిగతా పరిశ్రమలతో పోల్చినపుడు యీ పరిశ్రమలోకే పెట్టుబడులు ఎక్కువగా వచ్చాయి. జీవితావసర పరిశ్రమల కంటే ప్రజలకు వినోదం చేకూర్చే సినిమా పరిశ్రమ కొత్తవారిని కొత్తపెట్టుబడులను ఎక్కువగా అకర్షించినట్లు ఆర్థికశాస్త్ర వేత్తలకు కనిపిస్తున్నది. అయితే పరిశ్రమ మొత్తంగా చూచినపుడు, హైదరాబాద్‌కు చెందే పరిశ్రమకు స్టూడియో నిర్మాణంలో తగినంత పెట్టుబడులు కేంద్రీకరించబడటం లేదని తేలుతున్నది.

తెలుగు చిత్ర నిర్మాణ శాఖలో యీ సంవత్సరం ఖర్చులు విపరీతంగా పెరిగాయి. నటీ నటులకు యిచ్చే పారితోషికం కూడా హెచ్చు స్థాయిలో పెరిగింది. పెట్టుబడులు ఎంత విస్తారముగా వచ్చాయో ఆ మేరకు యీ పరిశ్రమలో ఖర్చులు కూడా ఎప్పటికప్పుడు పెరగడం గమనించ దగ్గ విషయము.

సినిమా పరిశ్రమకు చెందిన నిఘంటువులో "క్రమశిక్షణ" పదానికి ఆది నుండీ స్థానమే లేకుండా పోయింది. ఇటీవల శిక్షణా కార్యక్రమాల గురించి పలువురు ఆలోచిస్తున్నారు. ఈ సంవత్సరం యీ అంశంపై కొన్ని సమావేశాలు జరిగాయి. అయితే ఇవి అనుకున్నంతగా విజయవంతం కాలేకపోయినాయి. ఈ సమావేశాలు పరిమితంగా మాత్రమే కేంద్రీకరించి చర్చించడం జరిగింది. చిన్న బడ్జెటు చిత్రాలను గురించి పత్రికా ప్రకటనల గురించి యీ సమావేశాలో వివరించడము జరిగింది.

ఆంధ్రలో ప్రొహిబిషన్ ఎత్తివేయడము వలన సినిమా పరిశ్రమకు వసూళ్ళు తగ్గాయని పూర్తిగా చెప్పలేము. కాని, మద్యపానం సినిమా పరిశ్రమతో పోటీ చేస్తున్నదని మాత్రము చెప్పక తప్పదు. "హిందూ" పత్రిక అంచనా ప్రకారము విజయవాడలో 35వేల మంది సినిమాలు చూచే వారుంటే "ఆంధ్రప్రభ" అంచనా ప్రకారము 30 వేలమంది (విజయవాడలో) మద్యాన్ని స్వీకరిస్తున్నట్లు తెలుస్తున్నది!

ఈ సంవత్సరాంతం నుండి ఫిలిం కొరత పరిశ్రమను గట్టిగా ఊపి వేసింది. చాలా చిత్రాలు నిర్ణీత తేదీల మేరకు విడుదల కాక ఆగిపోయాయి. ఈ విధముగా జరగడము పరిశ్రమకు గట్టి దెబ్బగానే భావింపబడుతున్నది. అంతేగాక, కొన్ని చిత్రముల విడుదల ఆగిపోతే, మరికొన్ని చిత్రాలకు ఎక్కువ సంఖ్యలో ప్రింట్లు విడుదల చేయడం సాధ్యము కాలేదు.

సెల్ఫ్ రెగ్యులేషన్ అమలులోనికి తేవాలని ప్రయత్నాలు సాగుతున్నాయి. దీనిమీద చర్చలు జరుగుతున్నాయి. రెండు ధోరణులతో కూడిన అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

నటీ నటులు పరిమితమైన చిత్రాలలో నటించి ఆ చిత్రాల నిర్మాణం త్వరితగతిని పూర్తిచేస్తే పరిశ్రమకు దోహదకారి అవుతుందని ఒక అభిప్రాయం. ఈ విధముగా జరిగినప్పుడు పరిమితమైన నిర్మాణం ఉన్నందు వల్ల కొత్తవారు రావడం ఆగిపోయి స్టూడియోలలో పని తగ్గి ఆదాయం నిల్చిపోయి పరిశ్రమలో పని చేసే వారు నిరుద్యోగ సమస్యనెదుర్కోవలసి వస్తుందని మరొక అభిప్రాయం. ఒకటి పరిశ్రమ పైనాన్స్ గురించీ మరొకటి అన్‌ఎంప్లాయిమెంటు గురించి గణనలోకి తీసుకొంటుంది. త్వరిత గతిని చిత్ర నిర్మాణం పూర్తి అయితే విపరీతమైన ఖర్చులు వడ్డీలు తగ్గి పరిశ్రమకు గాలి పీల్చుకొనేందుకు వీలవుతుందని తొలి అభిప్రాయం. రెండో అభిప్రాయం పరిశ్రమలో పెరిగే నిరుద్యోగాన్ని గురించి తెలియజేస్తుంది. సెల్ఫ్ రెగ్యులేషన్ అంటే పరిశ్రమ తనంత తానే కొన్ని నిబంధనలు విధించుకోవాలనే సూత్రం. ఇది అవసరంగా అనుకోవాలి. ఎలా ఉండాలి? అన్నదే చర్చ.

1970 సింహావలోకనం చేసినపుడు 1971స్వరూపం కూడా పరిశీలించితే బాగుంటుంది. ఈ విధంగా పరిశీలించినపుడు సాంఘిక చిత్రాలు చాలా ఎక్కువగా రావడము గమనార్హం. 1969లో 30 సాంఘికాలు రాగా 1970లో కూడా 29 సాంఘికాలు వచ్చాయి. అయితే చిత్రాలలో వైవిధ్యం ఉన్నదా అని కొంత మంది పరిశీలకులు భావిస్తున్నారు. జానపద చిత్రాల ధోరణి సమాజంలో తగ్గింది. సాంఘికాలపై మోజు మొగుచూపడం జరుగుతున్నది. సాంఘికాలలో కూడా సంఘ జీవనానికి ప్రతిబింబంగా దోపిడీదారులను విలన్లుగాను బాధితులను హీరోలగాను చిత్రీకరిస్తున్నారు. 1971 లో సాంఘికాల సంఖ్య ఎక్కువగా పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత వరకూ తెలిసిన సమాచారం ప్రకారం ప్రస్తుతము దాదాపు 40 సాంఘిక చిత్రాలు నిర్మాణంలో వున్నాయి.

ప్రాంతీయ భాషలలో వర్ణ చిత్రాల నిర్మాణం గురించి పలు అభిప్రాయలు వెలువడుతున్నాయి. ప్రేక్షకులను మరింత ఎక్కువగా ఆకర్షించడానికి కొద్ది అదనపు ఖర్చుతో ప్రాంతీయ భాషలలో కలర్ చిత్రాలు నిర్మించాలని కొందరి అభిప్రాయం. నిర్మాణంలోవున్న కొన్ని పెద్ద సంస్థలు యీ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు. అయితే కలర్ చిత్రాల నిర్మాణం ద్వారా పెట్టుబడి స్తంభించి పోయి పరిశ్రమ మొత్తం పెట్టుబడికి ఒక చిత్రం పెట్టుబడికి మధ్యన బ్యాలెన్సు పడిపోయి పరిశ్రమ దెబ్బ తింటుందని మరొక అభిప్రాయం కూడా ఉన్నది. మనము ఇతర ప్రాంతీయ భాషా చిత్రాల సరళిని పరిశీలించినపుడు ప్రధానంగా కన్నడం మరాఠీ బెంగాలీ చిత్రాలు ఇంగ్లీషు హిందీ కలర్ చిత్రాల పోటీని తట్టుకోలేకపోతున్నాయి. 1964 నుండి కలకత్తాలో విడుదలయిన ఇతర భాషా కలర్ చిత్రాలు బెంగాలీ చిత్రాలను దెబ్బ తీశాయి. దానితో పరిశ్రమ స్థంభించి పోయింది. 1970 లో ఇదే పరిస్థితి కన్నడ పరిశ్రమలో (బెంగుళూరులో) సంభవించిందని అంటున్నారు. పైగా నేడు మహారాష్ట్ర శివ సేన మరాఠీ చిత్రాలకు వినోదపు పన్ను మినహాయించితే తప్ప అవి హిందీ ఇంగ్లీషు చిత్రాల (కలర్ చిత్రాల) తాకిడిని తట్టుకోవడం జరగదంటూ ఒక ఉద్యమాన్నే ప్రారంభించింది. అంతేగాక ఆదే భాషలో వెలువడుతున్న కలర్ చిత్రాలు పెట్టుబడుల సమతూకాన్ని దెబ్బ తీస్తున్నాయనీ చిత్ర నిర్మాణాన్ని కుంటు పరుస్తున్నదనీ తమిళ హిందీ నిర్మాతలు అంటున్నారు.

హిందీలోనో తమిళంలోనో ఎక్కువగా కలర్ చిత్రాలు వస్తున్నందున బ్లాక్ అండ్ వైట్ చిత్రముల నిర్మాణం దెబ్బ తింటున్నదని అంటున్నారు. అయితే 1971 లో తెలుగులో ఎక్కువ కలర్ చిత్రాలు వచ్చే సూచనలు కన్పిస్తున్నాయి. తెలుగు సినిమా పరిశ్రమపై దీని ప్రభావం ఎలా ఉండేదీ భవిష్యత్తు నిర్ణయించగలదు. అయితే తెలుగు వర్ణ చిత్రాలు ఇతర భాషా వర్ణ చిత్రాల పోటీకి తట్టుకోవాలన్న భావం ఒకటి ఉంది.

ధియేటర్లలో ప్రవేశ రుసుములు ఎక్కువగా వున్నాయన్న వాదన తరచు వినబడుతున్నది. అందుకు ధియేటర్ల ఖర్చులు, చిత్ర నిర్మాణం ఖర్చులు పెరగడమే కారణమని చెప్పబడుతూంది. అయితే నేటి జీవన ప్రమాణం దృష్టిలోపెట్టుకొని మధ్య తరగతి ప్రేక్షకులకు అనుకూలంగా క్రింది తరగతులకు ప్రవేశ రుసుము ఎక్కువగా పెంచకుండా పై తరగతుల ప్రవేశ రుసుము హెచ్చించడము జరుగుతోంది. ప్రేక్షకులు పూర్వం కంటే అదనపు సౌకర్యాలు కోరటం యీ దశలో గమనించదగ్గ విషయము. రేట్లు పెంచితే కలక్షన్లు తగ్గవచ్చునని పరిశ్రమలో కొంతమంది భావిస్తున్నారు.

ఈ సంవత్సరం విడుదలైన చిత్రాలు పరిశీలిస్తే కథల ఎన్నిక పై తారతమ్యభేదం కనిపిస్తుంది. అధికులను విలన్లుగాను బాధితులను హీరోలుగాను చిత్రించే ధోరణి కనబడుతోంది. మళయాళ కన్నడ భాషా చిత్రాలు పరిశీలిస్తే దాదాపు సామాజిక సమస్యా చిత్రాలు క్రైమ్ చిత్రాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. విజయవంతం కావాలనే దృష్టితో హిందీ చిత్రాలలో సెక్స్ ఎక్కువగా చూపిస్తున్నారు. సెక్స్ ప్రదర్శించి డబ్బులు చేసుకోవడం హిందీ చిత్రాల పద్ధతి అయితే కన్నడ మళయాళ చిత్రాలలో శీలాన్ని అమ్ముకొని జీవించే స్త్రీల బాధామయ గాథలను ఇతివృత్తంగా తీసుకుంటున్నారు. అయితే ఏ భాషకు ఆ భాషకు ప్రత్యేకమైన ధోరణి ఉంది. 1970 లో మరొక విశేషం వుంది. పూర్వం నిడివి చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ధోరణి ఉండేది. కాని 1970 లో తక్కువ నిడివి గల చిత్రాలు ఎక్కువగా వచ్చాయి. చిత్ర నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగిపోతున్నందువల్ల నిడివి చిత్రాల నిర్మాణం తగ్గింది. 1971 లో 4 వేల మీటర్ల లోపు చిత్రాలు చూడవచ్చు.

1970 లో డిస్ట్రిబ్యూటర్లు పరిశ్రమలో 2 కోట్లు రూపాయలు ఖర్చుచేశారు. ఈ సంవత్సరం తెలుగు చిత్రాల పంపిణీదార్ల రంగంలో వైవిధ్యం కన్పిస్తున్నది. పెద్ద డిస్ట్రిబ్యూషన్ సంస్థల సరసనే చిన్న డిస్ట్రిబ్యూషను సంస్థలు అభివృద్ధి చెందాయి. పెద్ద సంస్థలు పెద్ద పెద్ద చిత్రాలు విడుదల చేస్తే చిన్న సంస్థలు తక్కువ బడ్జెట్ చిత్రాలతో పాటు వెనుకటి రోజులలో

(తరువాయి 23-వ పేజీలో)

ప్రభుత్వంమీద దెబ్బకు దెబ్బ

ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఇటీవల బొంబాయిలో శివసేన అధినేత బాల్‌థాకరీకి ఒక విందు చేసింది. శివసేన బొంబాయి రాజకీయ రంగంలో విశేష ప్రాముఖ్యతను సాధించుకున్న పార్టీ.

ఇండియన్ మోషన్‌పిక్చర్స్ అసోసియేషన్ అధినేత శ్రీ జోహార్‌ను "ఎందుకీ విందు?" అని ప్రశ్నిస్తే — "కారణం వుండాలా?" అని ఎదురు ప్రశ్నించారాయన. "ప్రభుత్వ ప్రత్యర్థిని కూడగట్టుకుందామనుకోవడంలో ఉద్దేశం?" అన్న మరో ప్రశ్నకు శ్రీ జోహార్ "కేవలం ఆయన్ను కలుసుకుందుకు" అన్నారు. "బాల్‌థాకరీ కేవలం ప్రజానాయకుడు. ఏ పదవిలోనూ లేనివాడు" అన్నాడు శ్రీ జోహార్.

"ప్రభుత్వం మనపట్ల చూపించే సవతి తల్లి ప్రేమను ధిక్కరించి మనం నిలబడాలంటే యిటువంటి ప్రజానాయకుల సహాయం కావాలి" అంటూ శ్రీజోహార్ "ప్రభుత్వం మన్ని నానారకాల అవమానిస్తోంది. మనస్తాపాలకు గురిచేస్తోంది. అటువంటి ప్రభుత్వాన్ని దెబ్బకు దెబ్బ తియ్యాలంటే మన సంఘానికి యిలాటి శివసేన స్నేహం అవసరం. అందుకే యీ విందు" అన్నారు. ఆ అవమానాలూ మనస్తాపాలూ ఏమిటో శ్రీ జోహార్ వెల్లడించలేదు.

శివసేన అధినేత శ్రీ థాకరీ మాట్లాడుతూ ఫిలింపరిశ్రమలోనివారి కష్టనష్టాల్ని ఆదుకుందుకు తమ శివసేనలోని "ఛత్రపతిశాఖ" ను నియమించాననీ, ఆ శాఖ ఫిలిం పరిశ్రమకు అండగా నిలబడుతుందనీ వివరించారు. "శివసేనకు మించిన బలమైన పార్టీ యిక్కడ మరొకటిలేదు. ఇది ఎవరికీ బానిసకాదు. దీని నిర్ణయాలకూ చర్యలకూ ఎదురులేదు. పెద్ద అక్షరాలతో వ్రాసుకోండి...." అన్నారాయన పత్రికలవార్ని ఉద్దేశించి!


విందు తర్వాత వైజయంతిమాల భర్త డా॥ బాలీ శివసేన అధినేతతో ఏకాంతంగా మంతనాలు ఆడారు. డా॥ బాలీ లోగడ జనసంఘం సభ్యుడు. ప్రస్తుతం శివసేన టిక్కట్టు మీద ఎన్నికల్లో నిలబడుతున్నట్టు వార్త.

కన్నడదేశంలో మరాటీ చిత్రాలను ప్రదర్శించకపోతే మహారాష్ట్రలో కన్నడ చిత్రాల్ని ఆడనిచ్చేది లేదని హెచ్చరించారు శ్రీ థాకరీ.



సంతృప్తి స్వాతంత్ర్యం నిలువునా పొంగుతున్నాయి. డన్ లప్ పరిచిన స్ప్రింగ్ కాట్‌లా తూగుతోంది బరువీమధ్య. అందరాడపిల్లలకీ కాస్ట్యూమ్ మేకర్స్ యింత యిం్రటెస్టుగా బ్లౌజులు కుట్టరు! ఒళ్ళు విరుచుకుంటే ఫట్‌న పగిలి రెండుగా విడిపోయే ప్రమాదం కూడా వుంది! "రాజకోట రహస్యం"లో మీనాకుమారి పునర్యౌవనస్ఫూర్తి!

"అందాలు విప్పి చూపిస్తే తప్పేమిటి?" - నటి కనకదుర్గ



"గౌరవకుటుంబాల్లో పిల్లలు సినిమాల్లో చేరవచ్చునా? చేరి పరువూ మర్యాదా నిలుపుకోగలరా? నగ్న దృశ్యాల్లోనూ ముద్దుల ఘట్టాల్లోనూ పాల్గొన వచ్చునా?—

ఇలాటి ప్రశ్నలు విన్నప్పుడల్లా చదివినప్పుడల్లా నాకు మంటపుడుతుంది. కోపం వస్తుంది. బాధేస్తుంది.

ఏం?—పరిశ్రమలో మాత్రం సభ్యత లేదా? గౌరవం లేదా? సినిమా పరిశ్రమ సమాజం కంటె చెడిపోయిందా?

నేను గౌరవ కుటుంబంలో పుట్టిన దాన్నే. చదువుకున్న దాన్నే. మా అమ్మకు నాన్నకు ఒక్కర్తెనే కూతుర్ని. సినిమాల్లో చేరాను, చేర్పించారు. ఏం చెడిపోయాను గనుక నేను? బయటవాళ్ళందరూ మా కన్న గౌరవంగా పరువుగా వుంటున్నారా? ఆ మాత్రం పరువుగా గౌరవంగా సభ్యతతో మేమూ బ్రతుకు తున్నాం!

కన్నె పిల్లలు యీ పరిశ్రమలోకి రావచ్చా? ఒక పత్రిక విలేఖరి ప్రశ్నయిది, ఏం ప్రశ్న! కన్నె పిల్లలు కాకపోతే అమ్మమ్మలు కావాలా యీ పరిశ్రమకి. కావలసినది అమ్మమ్మలైతే పరువేం పోతుంది గనుక! కావలసిందే కన్నెపిల్లలు గౌరవం కాపాడుకో గలిగేదే వాళ్లు!


క్లబుల్లనైనా చెప్పవచ్చు. సభ్యత గురించి మాట్లాడ వచ్చు. కాని ఆడేకాలూ పాడేనోరూ ఎవరాపినా ఆగవు. అది మన పెద్ద వాళ్ళు పెట్టిన సామెతే. అలాటివాళ్లు సమాజంలో వున్నా సినిమాల్లోవున్నా అది చేస్తూనే వుంటారు. పాటొస్తే పాడవలసిందే. కాలుంటే ఆడవలసిందే, అడ్డం పొడ్డం కన్నె పిల్లలకు కాకపోతే ముసలమ్మలకు సాధ్యమా? అదేం బాగుంటుంది గనక! ఆడేకాలూ పాడేనోరు ఆపడం ఎవరికీ సాధ్యం కాదు. దేవుడుకూడా ఆపలేడు ఆ కోరిక పుట్టాక!

అయితే నటి కావడానికి (సినిమాల్లో) కేవలం ఒక్క అదృష్టంతో జరుగుతుందంటే కూడా ఒప్పుకోను. నటి కావాలంటే నటన నాట్యం అన్నీ తెలిసుండాలి. అవన్నీ బాగా నేర్చుకునే నేను సినిమాల్లో ప్రయత్నించాను.నిర్విరామ కృషిచేశాను. చివరికో వేషం వచ్చింది. నిషాలో వున్నవాణ్ని మత్తెక్కించి మైమరపించాను. ఒక్క ఘట్టంలో ఒకచిత్రానికి. అందులో "అహా! సెహబాష్" అని పించుకున్నాను. "బాగా చేస్తుంది. మంచి టేలంట్ వుంది" అని పించుకున్నాను. నిర్మాతల మెప్పేకాదు— ప్రేక్షకుల హృదయాల్నికూడా దోచుకున్నాను వయస్సు పొంగులతో—అరితేరిన విద్యలో. తర్వాత రెండు మూడు సినిమాలు వచ్చాయి—యిలా అనడానికి కొంచెం బాధగానే వుందనుకోండి, కాని ఏం చేస్తాం—యింకా కృషి చెయ్యవలసిందేగా. ఆడేకాలు పాడేనోరు ఆగవనీ ఆపలేరనీ మొదటే చెప్పానుగా! ఇంతవరకు తమిళం తెలుగు కలిపి సుమారు 20 చిత్రాలో నటించాను. శ్రమపడ్డాను. కాని తృప్తి లేదు. ఒక మలయాళం చిత్రంలో చేస్తున్నాను. చూద్దాం—

ప్రస్తుతం నటికి (సినిమాల్లో)అందం ముఖ్యం. అదుంటే తప్ప నిర్మాతలు ట్రై చెయ్యరు. ఆ తర్వాత బాహాటంగా ఆ అందాల్ని ప్రదర్శించాలి. అప్పుడే మంచి ఛాన్సులు అవకాశాలూ మరింతగా మరింతగా వస్తాయి. మనకున్న అందాల్ని మనం చూపించడంలో తప్పేమిటో! వున్నదేగా చూపిస్తున్నాం? అది కావాలంటున్నారు గదా నిర్మాతలూ ప్రేక్షకులూ కూడా! కనుక అది నా దృష్టిలో తప్పుకాదు. మామూలుగా ఒక గౌను వేసుకుంటాం. ఇంకొంచెం ఆవీ యివీ కనబడేలా వేసుకోమంటున్నారు. అంతేగా తేడా? నటిగా పైకి రావాలంటే ఆ మాత్రం ఎంటర్ టైన్‌మెంటు మనం యివ్వక తప్పదు మరి. అలాటివి వుంటేనే గదా ఒకటికి పదిసార్లు ఎవరైనా వచ్చేది! నటిగా పైకి వచ్చేది!

నా దృష్టిలో నగ్నంగా అందాల్ని చూపించడంలో తప్పేమీ లేదు. నన్ను ముద్దుల ఘట్టాల్లోను స్విమ్మింగ్ సీన్సులోనూ చూడాలని వుందని వ్రాస్తూ వుంటారు ప్రేక్షకులు. వాళ్ళు అలా ఆశపడడంలో తప్పులేదు. వాళ్ళని సంతృప్తి పరచ గలిగినప్పుడే నేను యీ పరిశ్రమలో పదికాలాలు వుండగలను. గవర్నమెంటూ నిర్మాతలూ ముందుకువస్తే నేను ఏ దాపరికమూ లేకుండా అభిమానుల ఆనందం కోసం ఏది ఎంతవరకైనా చూపిద్దామనే వుంది. తప్పదు! నటిగా నిలబడడం నా ధ్యేయంమరి!"

—జితేంద్ర



నైజాం ఉషా ఫిలిమ్స్; సీడెడ్ రౌనక్ ఫిలిమ్స్; చిత్తూరు శ్రీ వేంకటరమణా పిక్చర్స్;

మైసూరు నటేశ్ పిక్చర్స్; తమిళనాడు అర్. యం. ఎస్. ఫిలిమ్స్.

ఆంధ్ర - జిల్లాలవారీగా అమ్మబడును:

రివ్యూ

"మేరా నామ్ జోకర్"

భారతదేశం నలుమూలలా కూడా రాజ్ కపూర్ చిత్రాలకు మాంచి గిరాకీవుంది. రాజ్‌కపూర్ ఒక నటుడిగా కన్నా కూడా ప్రేక్షకుల మధ్య నిర్మాతగా దర్శకుడిగా ఎంతో popularity వుంది. భారతదేశమంతటా కూడా తన చిత్రాల ద్వారా యింత కీర్తి ప్రతిష్టలను సంపాదించిన సినిమా వ్యక్తి రాజ్‌కపూర్ ఒక్కడే అంటే అతిశయోక్తి లేదు. అందుకే అతడ్ని peoples star అనడం సమంజసం. 'జోకర్' చిత్ర నిర్మాణకాలమైన ఆరు సంవత్సరాల్లోనూ రాజ్‌కపూర్ నటించిన చిత్రాలు పెద్దగా విడుదల కాకపోయినా ప్రతి క్షణం వార్తల్లో వ్యక్తిగా నిలిచిపోయాడంటే the big show manగా అతడిమీద ప్రేక్షకులకున్న గురి అంత గొప్పది.

దాదాపు ఆరు సంవత్సరాలుగా, కోటిన్నర రూపాయల వ్యయంతో, భారీ సాంకేతిక విలువలతో టెక్నికలర్‌లో నిర్మించిన రాజ్‌కపూర్ Magnum opus గా అభివర్ణించబడ్డ "మే రా నామ్ జోకర్"ను గురించి ఒక్కమాటలో చెప్పాలంటే It is a film about human heart. It is a film about love and longing. It is a film about human tragedy–the tragedy which common people everywhere endeavour to conceal by forcing a smile on their faces even while tears brimming over from beneath their eyelids.

మనిషి తన జీవితంలో పొందే వివిధ పరిమాణ దశలకు ఈ మేరానామ్ జోకర్ ఒక మరపురాని ప్రతీక. అయితే ఈ విధమైన జీవితానుభవాలను మామూలుపాత్రల్లో చూపించడం వల్లకన్నా కూడా ఓ 'జోకర్' పాత్రను ప్రధానమైన ఆలంబనగాచేసికోవడంతో ఎంతో ఆకర్షణ వుంది. మంచి సానుభూతి వుంటుంది. యావత్ ప్రపంచం చేత కీర్తించి బడ్డ హాలివుడ్ చిత్రం 'గాన్ విత్ ది విండ్' తర్వాత అంత నిడివితో నిర్మించబడిన చిత్రం యిదే కావచ్చు. జోకర్‌ను నిర్వచించడానికి రాజ్‌కపూర్ మూడు విడివిడి భాగాలతో దాదాపు నాలుగు గంటల ఆటగా తయారుచేసాడు. నిజానికి యిప్పుడు ఆ చిత్రాన్నిచూడ్డానికే కాక సమీక్షించడానికి కూడా కొంత ఓపిక అవసరం.

మొదటిభాగం - రాజూబాల్యావస్థ. యౌవ్వనం అప్పుడప్పుడే అంకురిస్తున్న తొలి రోజుల్లో అనుకోకుండా తను అభిమానించే టీచరులోని temperment కల్గించే స్త్రీత్వాన్ని చూడడం సంభవిస్తుంది. రాజులో ఆ క్షణంనుంచి ఆదో రకమైన భయం, వుద్రేకం, ఏదో తప్పు చేసాననే సంకోచం యివన్నీ అతడిలో సంఘర్షణ రేపుతాయి. నరాల్ని మండించే వుద్రేకపు అంత్యదశ ఏమిటో తెలియని రాజు తనలో తానే నలిగిపోతుంటాడు. ఫలితంగా తనకు తెలియకుండానే టీచరును ఆరాధించడం ఆరంభిస్తాడు. తమాషా ఏమంటే మనమూహించే విధంగా 'ప్రేమిస్తున్నానని' ఎప్పుడూ, ఎక్కడా ఏ రకంగానూ బహిర్గతం చెయ్యడు. యిదో విచిత్రమైన స్థితి. ఓ రోజు టీచర్ తన స్నేహితుడు డేవిడ్‌ను పెళ్ళాడబోతున్నట్లు రాజుకు చెబుతుంది. ఏవో పోగొట్టుకున్న వాడిలా తానో అసమర్థుడిలా ఫీలవుతూ మథన పడుతుంటాడు. అతడి మనస్థితిని డేవిడ్ గుర్తిస్తాడు. అర్థం చేసుకుంటాడు. భార్యకు వివరిస్తాడు. డేవిడ్ విశాల హృదయంతో రాజును ఓ స్నేహితుడిలా treat చేస్తుంటాడు. నాలుగు నిమిషాలపాటున్నా కూడా నిజంగా డేవిడ్ పాత్ర చిత్రణ, పలికించిన సంభాషణలు ఎంతో గొప్పగా వున్నాయి. పెళ్ళిచేసికొని హనీమూన్‌కు బయలుదేరే ముందు ఎంతో సహజంగా 'Do you like to kiss my wife? అని రాజును ప్రేమగావాత్సల్యంగా అడుగుతాడు. ఆ పాత్రచేత అలాటి అందమైన సంభాషణ పలికించగలిగిన దర్శకుడి భావనా శక్తి అపూర్వం. అలాగే రాజు చర్చిలో క్రీస్తు బొమ్మను చూస్తూ టీచరుతో పలికే సంభాషణలు కూడా ఎంతో గొప్పగా సృష్టించారు. డేవిడ్‌గా మనోజ్ కుమార్ చాలా dignified గా నటించారు. రాజు పాత్రధారి ముఖంలో ఎక్స్‌ప్రెషన్స్‌ను మరింతగా రాబట్టి వుండాల్సింది—సన్నివేశాలు బాగా రక్తి కట్టటానికి అవి చాలా ముఖ్యం.

యిక రెండవ భాగం. రాజూ యువకుడవుతాడు. నిరుద్యోగి రాజు ఓ సర్కస్ కంపెనీలో చాలా తమాషాగా జోకర్ వుద్యోగంలో చేరుతాడు. అయితే తల్లికి ఈ విషయం చెప్పడు. ఏదో ఒక పనిచేసుకుని బ్రతుకుతున్నాడనే ఆనందంలో తల్లి వివరాల జోలికి వెళ్ళదు. తన స్నేహ హృదయంతో అమాయకపుమనస్తత్వంతో సర్కస్‌లో ప్రతి వొక్కరికీ యిష్టుడైన వ్యక్తిగా రూపొందుతాడు. సర్కస్ యజమాని సైతం అతడిని ఓ వర్కర్‌గా ఎప్పుడూ భావించడు. ముఖ్యంగా ఆ సర్కస్ కంపెనీ పిలుపుమీద తన పరివారంతో ప్రత్యేక ప్రదర్శనల నిమిత్తం భారతదేశం వచ్చిన మదీనా అన్న యువతికి మరీ ఆత్మీయుడవుతాడు. రాజూ పసిమన స్తత్వం ఆమెను ముగ్ధురాల్ని చేస్తుంది.



మంచి జోడు! తగిన తూకం! తేనె తుట్టలావుంది దేవిక. ఇది మనసులు కలిసిన తర్వాత తొలి ఏకాంతం కావచ్చు. దీని తర్వాత ఏం జరుగుతుందో ఎలా జరుగుతుందోమనం వూహించుకోవచ్చు. "రాజకోట రహస్యం"లో ఎన్. టి. ఆర్‌తో ఒక్క ఘట్టం.

కానీ రాజు ఆమెను ప్రేమిస్తాడు. ఆమె కూడా తనని ప్రేమిస్తున్నదనే నమ్ముతాడు. తల్లికి కూడా పరిచయంచేసి 'కోడలు' అనే భావం కలిగిస్తాడు. చివరలో రాజు మనస్థితిని కనుగొన్న మదీనా పిచ్చిగా ఏడుస్తుంది. రాజూకు అసలు విషయం తెలియజేస్తుంది. రాజూ మళ్ళీ దెబ్బతిన్నవాడిలా క్రుంగిపోతాడు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కొడుకు చేస్తున్న పని ఏమిటో తెలుసుకున్న తల్లి అనారోగ్యంతో బాధపడుతూ కూడా ఆత్రుత పట్టలేక సర్కస్ ప్రదర్శనకు వస్తుంది. తమాషాగా ఎత్తునుంచి క్రింద పడ్డ కొడుకును చూసి గుండె ఆగి చనిపోతుంది. కారణం ఆమె భర్త కూడా ఓ సర్కస్ కంపెనీలో జోకర్‌గా పనిచేస్తూ అలాగే చనిపోతాడు. తల్లి శవం ప్రక్కనే వుండి రోదిస్తూకూడా, ప్రేక్షకుల కోసం జోకర్‌గా తన పాత్రకోసం అలా ఏడుస్తూనే ప్రేక్షకుల్ని నవ్విస్తాడు. తన పరివారంతో మదీనా తిరిగి స్వస్థలం వెళ్ళిపోతుంది. విరక్తిగా నవ్వుకుంటాడు. యిక సర్కస్ కంపెనీలో పనిచేయ లేకపోతాడు. చనిపోయే లోపుగా మళ్ళీ ఒక్కసారి జోకర్‌గా తన పాత్రను ధరిస్తానని సర్కస్ యజమానికి వాగ్దానంచేసి శెలవు తీసుకుంటాడు. మదీనాగా రష్యన్ నటి రబియాం కిలినా అంగసౌష్టవం చూడ ముచ్చటగా వుంది. ఫేషువల్ ఎక్స్‌ప్రెషన్స్ మాత్రం నిర్దుష్టంగాలేవు. రాజుపట్ల మదీనా భావ మేమిటో తెలియ జేయడానికి రాజు యిచ్చిన జోకర్ బొమ్మను భుజంమీదికెత్తుకుని ఆర్ద్రమైన కన్నులతో చూస్తూ చేతితో ప్రేమగా స్పృశింపచేసిన విధం రసవత్తరంగా వుంది. అలాగే పుట్టెడు శోకంలో వుండి కూడా తన కన్నీళ్ళను దాచుకుని ప్రేక్షకులను ఆనందింప జేయడానికీ సర్దాపడే సన్నివేశాల్లో రాజ్‌కపూర్ ప్రదర్శించిన హావభావాలు మెచ్చదగ్గవి. కాగా రాజు జోకర్‌గా సర్కస్ కంపెనీలో చేరే సంఘటనల చిత్రీకరణ ఎంతో సహజంగా థ్రిల్లింగా వుంది. అలాగే భాష తెలియక భావాల్ని స్పష్టం చేసుకోలేక రాజూ మదీనా తికమకపడే దృశ్యాలు చాలా నేర్పుగా చిత్రీకరించారు.

యిక మూడవ భాగం. అన్నీ పోగొట్టుకుని విగత మనస్కుడైన రాజు మీనూ అనే అబ్బాయితో నేస్తం కలుపుతాడు. అతడు తన పెంపుడు కుక్క మోతీ చేసే ఫీట్సును ప్రదర్శించి పొట్టబోసుకుంటుంటాడు. రాజూతో నేస్తం కలిపి తోడూ నీడా ఏర్పరచుకుంటాడు మీనూ. తప్పనిసరి పరిస్థితులలో మీనూ మాస్టార్‌ని స్త్రీగా గుర్తిస్తాడు రాజు. ఎంతో బాధపడుతాడు. అబద్ధంచెప్పి తన్ను మోసంచేసావని మీనూని నిష్ఠూరమాడతాడు. అయితే రాజు అమాయకత్వానికి, నిజవ్యక్తిత్వానికి ముగ్ధురాలైన మీనూ అతడి తోడును పోగొట్టుకోలేక తన అబద్ధం వెనుక కథను వివరిస్తుంది. మీనూ సినిమా జీవితంమీద సినిమా తారల మీద అపరిమితమైన వ్యామోహాన్ని పెంచుకుని తానో గొప్ప హీరోయిన్ కావాలనే పగటి కలలతో యిల్లు వదిలి పారిపోతుంది. కానీ ఆమె ఆశ నిరాశగామారి సంఘంలో వొంటరి ఆడదిగా బ్రతుక లేక తన

మానవ జీవితానికే ఒక మహోజ్వల నిర్వచనం

వయసు ప్రమాదాన్ని గుర్తించి మగవాడిగా చలామణి అవుతూ పొట్టపోసుకుంటూ వుంటుంది. నిజం తెలుసుకున్న రాజు మీనూను మన్నిస్తాడు. రాజును ప్రేమిస్తున్నట్లుగా చెపుతుంది మీను. విరక్తిగా నవ్వుతాడు. అందరిలా నువ్వుకూడా నాతో ఆడుకోవద్దంటాడు. ఎంతో ప్రయత్నంమీద రాజును వొప్పిస్తుంది. కాలక్రమంలో రాజు మీనూను ఓ ప్రసిద్ధ నృత్య తారగా రూపొందించి అంతస్తు పెంచుతాడు. ఒక నాటి ప్రదర్శనలో ఒక నిర్మాత దర్శకుడు ఆమెను తన చిత్రంలో నటించమని కోరుతాడు. తన ఆశ యిన్నాళ్ళకి ఫలించినందుకు మీనూ ఆనందంతో తలమునక లవుతుంది. తన కోరికను చంపుకోలేకపోతుంది. రాజు ఆ మనస్థితిని అర్థం చేసుకుంటాడు. ఎదుటి వారి ఆనందానికే తన జీవితాన్ని అంకితం చేసుకోడానికి అలవాటు పడిన రాజు మీనూకు నచ్చచెప్పి ఆమె ఆశయ సాధనకు తోడ్పడుతాడు. ఆమె జీవితాన్నుంచి తప్పుకుంటాడు. తిరిగి ఏకాకిగా తన జీవిత నౌకను సాగిస్తాడు.


చిత్రం మొత్తంమీద కూడా చాలా గొప్పగా నిర్మాణం జరిగిన భాగం యిది. చిత్రీకరణలో ఎంతో సహజత్వం వుంది. ఈ వొక్క భాగమూ ఒక సింగిల్ మూవీగా నిర్మించవచ్చు. అంతస్తు అందుకుంటున్న కొద్దీ మనిషిలో గత జీవితపు గురుతులు ఏవిధంగా మాయమవుతుంటాయోఅత్యంత ప్రతిభావంతంగా మలచ బడ్డాయి. గతాన్ని మరచి గొప్ప వారిగా చలామణి అవుతున్న వారందరికీ ఈ మూడవ భాగం గొప్ప ఆత్మవిమర్శ. ఒకప్పుడు మోతీ (కుక్క) తోనే జీవన భృతిని కల్గించుకున్న మీనూ ఆ కుక్కను మునిసిపాలిటీ వ్యాన్‌లో ఎక్కించుకుని తీసుకు వెడుతుంటే 'పోనీ!' అంటూ అతి తేలికగా సరిపెట్టుకున్న భావాన్ని చూపించిన విధం మరపురానిది! on the whole జోకర్ పాత్ర పోషణలో. రాజ్‌కపూర్ అభినయాన్ని తేల్చి చెప్పాలంటే అలాటి పాత్రకోసమే రాజ్ కపూర్ జన్మించాడా అనిపిస్తుంది. విషాదంగా విరక్తిగా వేదాంతిలా పెదాలమీద దరహాసాన్ని చూపించడంలో అతడికో ప్రత్యేక శైలి వుంది. మిగతా పాత్రధారుల నటన up to standard లో వుంది. యింత చక్కని వాస్తవగాధ రాజ్‌కపూర్ లాంటి daring producer చేతిలో రూపు తీసుకోవడం కథా రచయిత కె. ఏ. అబ్బాస్ ఆదృష్టమే అనాలి. యిలాటి తరహా చిత్రం మొదటిసారిగా తీసిన ఖ్యాతి రాజ్ కపూర్‌దే! బహుశా అతడే చివరివాడు కూడా కావచ్చు. యిలాటి attempt ను మరొకరు చేయాలంటే రాజ్‌కపూర్‌కున్న వసతులు సౌకర్యాలు (అన్ని కోణాల్లోనూ) అన్యులకు లభ్యం కాకపోవడం కూడా కారణం కావచ్చు. ముఖ్యంగా చిత్రాన్ని ఆరంభించిన విధం ముగించిన విధంలో దర్శకుడిగా రాజ్‌కపూర్ ఆలోచనా సరళి ప్రశంసించ దగ్గది. చిత్రం రెండవ పార్టులో నిడివి ఎక్కువై పోయింది. ఎడిటర్‌గా రాజ్‌కపూర్ కత్తెరకు కొంచెం తుప్పు పట్టినట్లే అన్పిస్తుంది. మొదటి భాగంలో కూడా కొన్ని కత్తిరింపులు చేయవచ్చు. మొత్తంమీద దాదాపు 45 నిమిషాల ఆటను అతి సునాయాసంగా తొలగించవచ్చు. తద్వారా చిత్రం గ్రిప్‌గా తయారవడమే కాక tempo కూడా పెరిగివుండేది. యిక జోకర్‌గా రాజ్‌కపూర్ ఒక్క చతురోక్తిని కూడా పలకడు. నిజానికి రాజ్ కపూర్‌చూపించిన జోకర్‌కూ సాధారణంగా సర్కస్‌లలో కన్పించే జోకర్‌కూ చాలా తేడావుంది. ఈ జోకర్‌తో ఎక్కువ భాగం serious comedy చూపించారు. కాగా పాత్రలో Human oppjoach కి ప్రాధాన్యత నిచ్చారు. ఒక్కమాటలో చెప్పాలంటే 'Mera Naam Joker' is not a super ficial comedy film. It is a film about laugnter eyes. It could not be otherwise, seeing that its central figure is that of a clown. But logically and essentially, it is a very serious and emotional film. చిత్రం ఆఖరున positively not the end అంటూ కంచికివెళ్ళని కధగా రాజ్ కపూర్ చెప్పిన వివరణ అతడి భవిష్యత్ ప్రణాళికలమీద ఆశలను కల్గిస్తున్నది. ఇక ఈ చిత్రం విజయవంతం కావడమనేది ప్రేక్షకుల enduarance మీద బాగా ఆధారపడి వున్నది.

ముగింపులో వొక విషయం. చిత్రం చూసి శివరాత్రి జాగరణ అని కాంట్రాక్టు కురుక్షేత్రమనీ అతి తేలికగా తేల్చిపారేసే కొంతమంది ప్రేక్షకులకు మాత్రం చెయ్యెత్తి సవినయంగా సెల్యూట్ చేయడం తప్ప మాటల్లో వివరించాలని యత్నించడం చెవిటి వానిముందు శంఖ మూదిన సామెతే కాగలదు.

—ఎన్. వి. ఎస్. చలపతి

కొత్త హీరోతో విఠలాచార్య

విఠల్ ప్రొడక్షన్స్ అండ్‌కో బేనర్ మీద శ్రీ విఠలాచార్య శ్రీ కె. ఎస్. ఆర్. దాసు దర్శకత్వంలో నిర్మిస్తున్న తాజా చిత్రానికి హీరోగా "మరో ప్రపంచం" నటుడు శ్రీ చంద్రు ఎన్నుకోబడ్డారు. విజయలలిత ప్రధాన పాత్ర నిర్వహిస్తుంది. సత్యనారాయణ రావు గోపాల రావు రాజుబాబు సి. హెచ్. కృష్ణమూర్తి ఇతర ముఖ్య పాత్రలు నిర్వహిస్తారు. కథ శ్రీ టెంపోరావ్‌ది. నిర్మాత శ్రీ శ్రీనివాస్. జనవరి 27 న యీ చిత్రం సెట్స్‌కు వెడుతోంది. మార్చికి పూర్తి కావచ్చు. ఆ తర్వాత శ్రీ నాగేశ్వరరావుతో విఠలాచార్య చిత్రం ప్రారంభమౌతుంది.



జ్యోతిలక్ష్మిని యింతవరకూ నిర్మాతలందరూ ముఖ్యంగా తెలుగువాళ్లు డాన్స రోల్స్‌కీ సెక్స్‌బిట్స్‌కీ ఉపయోగించుకుంటున్నారు. పద్మాలయ బేనర్ మీద హీరో కృష్ణ నిర్మిస్తున్న మహోజ్జ్వల చిత్రంలో ఒక ఫుల్‌లెంక్తు కేరక్టరుకు జ్యోతిలక్ష్మి ఎన్నుకోబడడం ఆమెతో జనవరి 9వ తేదీని షూటింగ్ ప్రారంభం కావడం చెప్పుకోదగిన విశేషం. యీచిత్రంతో నర్తకిగానే గాకుండా నటీమణి కూడా అవుతుంది. దుష్టపాత్రలకు సెక్స్‌పాత్రలకు యికమీద స్వస్తి అంటూ కేరక్టరు వున్న పాత్రలకు తెలుగులో యీ చిత్రంతోనే నాందిపలుకుతోంది. అయితే భాషకొంచెం యిబ్బంది గనుక తెలుగు నిర్మాతలకంటె తమిళ నిర్మాతలే ముందుకు వస్తున్నారిప్పుడు అలాటి మంచి పాత్రలు యివ్వడంలో. యీ స్టిల్ "రాజకోట రహస్యం" లోనిది.

మరో దేవదాసు: —నాగేశ్వరరావు

"తిరిగి దేవదాసు చిత్రంలో నటించ డానికి యింకా ఒక నిర్ణయానికి రాలేదు నేను" అన్నారు శ్రీ నాగేశ్వరరావు కాగడా శర్మతో ముచ్చటిస్తూ.

"ఆ రోజులు వేరు. ఆ యూనిట్ (ప్రొడక్షన్) వేరు. ఆ కృషి వేరు. ఆతపన వేరు. దేవదాసువంటి చిత్రాలు మళ్ళీ రావాలంటే ఒక్క నేను ఉంటే చాలదు. అలాటి వాళ్ళు అందరూ ఉండాలి" అన్నారు. "నా మీద నాకు ధైర్యం ఉంది. ఆత్మ విశ్వాసం ఉంది. బాగా చేస్తాను. మళ్ళీ మీరు మెచ్చుకునేంత బాగానూ చేస్తాను. కాని తక్కిన వాళ్ళ సంగతో?" అన్నారు. ఇదొక పెద్ద ప్రశ్న అయింది ఆయనకు.

"అంటే అర్థం నేనొక్కణ్ణే పొడి చేస్తాను. మిగతా ఎవరూ పొడవలేరు అని కాదు. కాని రోజులు మారాయి. కాలం మారింది. ఒక్కొక్కళ్ళు పాతికేసి చిత్రాలకు పనిచేసే వాళ్ళుకూడా వున్నారు. కాన్‌సెంట్రేట్ చేసి పాత్రలమీద తపనతో అలాటి చిత్రాన్ని యివ్వడం యిప్పుడంత సుసాధ్యం కాదు. ఒక్క ఆర్టిస్టులమాటే కాదు నేనుచెబుతుంటా - చిత్రానికి కావలసిన అందరి విషయంలోనూ అన్ని శాఖల విషయంలోనూ కూడా యిలాగే వుంది" అంటూ శ్రీ నాగేశ్వరరావు "శ్రీ శివకుమార రెడ్డిగారిలో ఆ చిత్రం ఒక వెరైటీగా తియ్యాలన్న తృష్ణ వుంది. నాకూ లేక పోలేదు. కాని ఆయన అనుకున్న పంథాలో యీ దేవదాసు 'రిస్కు' అవుతుందేమోనన్నదే నా భయం. యీ దేవదాసు ఏ కారణంచేత దెబ్బతిన్నా ఒక్క నిర్మాతకే నష్టం కాదు. అంతకంటె నా కెక్కువ నష్టం. "ఆ రోజుల్లో అయితే చేశాడుగాని యిప్పుడేం చేస్తాడురా?" అనేస్తారు గబుక్కున. నేను ఎంత కష్టపడ్డా—ఎక్కడ ఏ లోపం కనుపించినా నింద భరించవలసిన వాణ్ణి నేనే అవుతాను గదా. అదే నా ఆలోచన" అన్నారు.

"శ్రీ శివకుమారరెడ్డి డబ్బున్నవారే. కొంతనష్టం వచ్చినా భరిస్తాను అన్న తృష్ణ చూపిస్తున్న మనిషే. అప్పుడప్పుడైనా కొన్ని మంచి చిత్రాలు రావడానికి యిలాటి తపనవున్న అభిరుచివున్న నిర్మాతలు అవసరమే. కాదనలేను" అంటూ శ్రీ నాగేశ్వరరావు "ఏమైనా ప్రస్తుతం వూపిరి సలపనంత బిజీగా ఉన్నాను. ఆలోచించి నిర్ణయం తీసుకుందుకైనా తీరిక దొరకడం లేదు. కనుక మళ్ళీ దేవదాసు విషయంలో నా నిర్ణయం ఏమిటో యిప్పుడప్పుడే చెప్పలేను." అన్నారు.

"ఇటీవల మరీ మూడు నాలుగేళ్లుగా వస్తున్న మీ చిత్రాలమీద మీకు ఆనాటి సంతృప్తి లభిస్తోందా?" అన్న కాగడా శర్మ ప్రశ్నకు చటుక్కున యిలా అన్నారాయన.

"లేదు. నిజం చెప్పాలంటే లేదు. నిజం ఒప్పుకోవడానికి డిప్లమసీ ఎందుకు? ఆ ఫీలింగ్ నాకు ఉంది. కాని ఒక్కటే ఆశ్చర్యం కలుగుతుంది నాకు మిమ్మల్ని చూస్తే (కాగడా శర్మను). అప్పుడప్పుడు మీరు నాలో దూరి నా మనస్సులో ఉండే ప్రశ్నల్నే బయటకు లాగుతూ ఉంటారు. నన్ను నేను మనస్సులో వేసుకునే ప్రశ్నలే మీరూ వేస్తుంటే ఎలా ఉంటుందో చెప్పండి?" అన్నారు నవ్వుతూ. "ఇప్పుడొస్తున్న చిత్రాలు (నావి) బాగుండడం లేదని కాదు యిక్కడ నా అర్థం. ఇప్పుడు నా నిర్మాతలు నన్ను డ్యూయెట్స్ పాడే హీరోగానే చూపాలని ఎక్కువ తపనబడుతున్నారు. ఆ చిత్రాలకే ఎక్కువ డబ్బు వస్తోంది కూడా. అదృష్టవంతులు తీసుకోండి. ఎంత బాగా నడిచిందో తెలుసుగా?" అంటూ—"ఒక నిర్మాత ఒక సబ్జక్టును తెచ్చాడు. అందులో ఫలానా చోట్ల హెపీనెస్ ఉంటేనే రాణిస్తుంది అన్నాను నేను. అంతే. ఆ నిర్మాత వెళ్ళిపోయి అసలు సబ్జక్ట్ ఛేంజ్‌చేసి డ్యూయెట్లు వుండే కొత్త సబ్జక్టు ఒకటి తెచ్చుకు చక్కా వచ్చారు (నవ్వు). ఏం చెయ్యను చెప్పండి. నిర్మాతలుచేసేది కూడా వ్యాపారమే కదా?" అన్నారు.

"ఇద్దరమ్మాయిలు" గురించి మాట్లాడుతూ శ్రీ నాగేశ్వరరావు "నాకు తెలుసు. అందులో నాకు సరైన పాత్రలేదు. రెండు కారణాలవల్ల ఆ చిత్రం ఒప్పుకున్నాను. ప్రధాన కారణం నిర్మాత మణి. ఆయన స్నేహ వాత్సల్యాలు కాదనలేక ఒప్పుకున్నాను. రెండో కారణం ధార్మికమైనది. ఇంతవరకూ మేము అనేక రకాల పాత్రలు చేశాం. ద్విపాత్రాభినయాలు చేశాం. పేరు తెచ్చుకున్నాం. మాకు అలాటి అవకాశాలు అనేకం వచ్చాయి. కాని పాపం హీరోయిన్స్‌కు సహజంగా అలాటి అవకాశాలు తక్కువ. ఆ అవకాశం అప్పుడప్పుడైనా వాళ్ళకి కలిగించాలిగా. అది వాణిశ్రీ కావచ్చు—మరొకరు కావచ్చు—సహకరించడం ధర్మం అనుకున్నాను. సహకరించాను." అన్నారు.

"ఇద్దరు అమ్మాయిలు"లో ఒక ట్విస్టు ఉంటే బాగుండేది. ఇంతకంటె విజయవంతం అయి ఉండేది. నేను ఫైనల్‌గా వాణిశ్రీ ఇంటికి వెళ్ళినప్పుడు ఆ వాణిశ్రీ (రఫ్ కేరక్టరు) రఫ్‌గా బిహేవ్ చెయ్యకుండా సాఫ్ట్ కేరక్టరు మాదిరిగా మారి నటించివుంటే అప్పుడు నా పాత్ర యిబ్బందిలో పడి ఉండేది. ఆ తర్వాత మంచి కథ పట్టు ఉండేది. నేను వెళ్ళగానే ఆమె రఫ్‌గా బిహేవ్ చేసేస్తే నేను ప్రేమించింది ఆమెను కాదని తెలిసిపోదూ? ఇది నేను నిర్మాతలకు చెప్పాను. వారు ఆమోదించలేదు. ఆమోదించివుంటే కథ మళ్ళీ సమస్యలోపడి రసోత్పాదన జరిగి ఉండేది. ముగింపుకు వేరే రూపం ఏర్పడి (రిజల్టు అదే కావచ్చు) ఉండేది" అన్నారు నాగేశ్వరరావు.

"మంచి హెపీనెస్ ఉన్న చిత్రాలు ఏడాదికొకటైనా నానుంచి రావాలి. అలాటి ఒక్కొక్క చిత్రం నన్ను పదేసి సంవత్సరాలు నిలబెడుతూ వచ్చాయి. ఇప్పుడూ కావాలని కోరుకుంటాను. నిజం చెప్పాలంటే అలాటి చిత్రం మీరు (ప్రేక్షకులు) ఒకటి త్వరలో చూడబోతున్నారు. శ్రీ విఠలాచార్య తీస్తున్న "బీదల పాట్లు" నా జీవితంలో నేను నటించిన ఉత్తమ ఉజ్వల చిత్రాల్లో ఒకటి అవుతుంది. ఎంపైర్లీ మీరు ఆ చిత్రంతో కొత్త విఠలాచార్యను చూస్తారు. అంత బాగా వచ్చింది కథా ట్రీట్‌మెంటూ. శ్రీ నరసరాజుగారు వచ్చి అంతా వివరించి చెప్పి వెళ్ళారు. నాకే కాదు—మీక్కూడా పదేళ్ళు జ్ఞాపకం ఉంటుందా చిత్రం—" అన్నారు శ్రీ నాగేశ్వరరావు కొంత సంతృప్తిని ప్రదర్శిస్తూ.

"అలాగే—ప్రేమ్ నగర్ కూడా చాలా మంచి కథ. రేపు జనవరి 22 న ప్రారంభమౌతోంది" అంటూ "ఒక్కటి చెప్పగలను. నా జీవితానికి-అంటే నట జీవితానికి మంచి ఫినిషింగ్ టచ్చెస్ యిచ్చి మరీ విరమిస్తాను. నేను ఫీల్డునుంచి రిటైర్ అయినా మరో పాతికేళ్ళపాటు నాగేశ్వరరావును మీరు మరచిపోలేని విధంగానే రిటైర్ అవుతాను" అన్నారు. "ఏమిటది" అన్న కాగడా శర్మ ప్రశ్న ఇంకా బయటకురాకుండానే ఆయన వెల్లడిచేశారు యిలా—"ఇప్పుడింకా నేను గ్లామర్ హీరోగానే కనిపిస్తున్నాను ప్రేక్షకులకీ పరిశ్రమకీ కూడా. ఆ గ్లామరు తగ్గుతోందని నాకే అనిపించిన మరుక్షణంలోనే విజృంభిస్తాను. శ్రీ నాగయ్యగారిలా "వేమన" "పోతన" "త్యాగయ్య" వంటి సబ్జక్టులను ఎన్నుకుంటాను. నాకు ధైర్యం ఉంది. పాతికేళ్ళు మీరు మరచిపోలేరు ఆ పాత్రల్లో నన్ను. అంతే. ఆ తర్వాత మళ్ళీ కనుపించను తెర మీద" అంటూ "ఎలా ఉంది ఫినిషింగ్ టచ్?" అన్నారు నవ్వుతూ. "అద్భుతంగా వుంది" అన్నాడు కాగడా శర్మ "—సో—మీలో కూడా మంచి పాత్రలు మహత్తరంగా చెయ్యాలన్న తృష్ణ ఎంతగా ఉందో తెలుసుకుందుకు యీ నిర్ణయం చాలు" అన్నాడు.

విమర్శల్ని గురించీ లోకాన్ని అర్థం చేసుకోవలసిన విధానాల్ని గురించీ మాట్లాడుతూ శ్రీ నాగేశ్వరరావు "మనకేం తెలియకపోగా నాలుగ్గోడల మధ్యా కూర్చుని చుట్టూ చేరినవాళ్ళ కాకాకి ఉబ్బిపోయి మనకంతా తెలుసుకొని ప్రవర్తించడమే మూర్ఖత్వం. వాళ్ళనే మూర్ఖులు అంటాం. నా జీవితంలోనేను మూర్ఖుల లిష్టులోయెప్పటికీ పడను. నన్ను మించిందీ నాకంటె ఎక్కువ తెలిసిందీ యెంతో ఉంటుంది లోకంలో.........సాటి మనుషుల్లో నేనే గొప్ప అనుకుంటే దానికర్థం వుండదు" అన్నారు. "ఉదాహరణకి మీజర్నలిష్టులు కొందర్లో మీరు గొప్ప, కాని ప్రపంచంలో ఉన్న జర్నలిష్టులందర్నీ చేర్చిన చోట మీ గొప్ప ఎంత? అలాగే మేమూ—మా గొప్పలూ కూడా...." అన్నారు ఛలోక్తిగా నవ్వుతూ.

"మీరు పూర్వం సెక్సువున్న చిత్రాల్లో యింక నటించను అన్నారు. మరి యిప్పుడు మీరు నటించగా ఒస్తూన్న సెక్సు చిత్రాల మాటేమిటి?" అన్న కాగడా శర్మ ప్రశ్నకు జవాబిస్తూ "ఇప్పటికీ అదే నా నిర్ణయం. కాని నవరసాల్లో శృంగారంకూడా ఒకటి. అదిలేకపోతే ఏదైనా చప్పగా వుంటుంది. అయితే శృంగారాన్ని విచ్చలవిడిచేసి అందుకోసమే సన్నివేశాల్ని సృష్టించుకోవడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తాను, కథాంశంగాకాక కేవలం సెక్స్ ఎక్స్‌ప్లాయిట్ చేసుకుందుకే నిర్మాతలు ప్రయత్నిస్తేఅది తప్పు. నాచిత్రాల్లో అలాటి జర్కులూ వూపులూ ఎక్కడా వుండడంలేదుగదా. వుండవు యికముందు కూడా...." అన్నారు శ్రీ నాగేశ్వరరావు.

"ఈ ఎన్నికల్లో మీ ఓటు ఎవరికి?" అన్న ఆఖరు ప్రశ్నకు జవాబుగా శ్రీ నాగేశ్వరరావు "న్యూ కాంగ్రెస్‌కే!" అన్నారు చిరునవ్వుతొణికిస్తూ, "అలా అని అదేదో దేశానికి మేలుచేస్తుందన్న నమ్మకం నాలో వుంది అనుకోకండి. దేశం ఎటుపోతోందో పోతోంది. అరాజకం అవినీతీ పెరిగి పెరిగి దేశం పతనావస్థకు వస్తూంది. అందుకు యిప్పుడు నాంది అనుకుంటున్నాను. ఈ పతనంలోంచే మంచి పుడుతుంది. ఏం పుడుతుందో ఎలా పుడుతుందో యిప్పుడే చెప్పలేం. కాలం నిర్ణయిస్తుంది దాన్ని, కాని సంక్షోభంలోంచే శుభం ప్రారంభమౌతుందన్న సిద్ధాంతం యధార్థం...." అన్నారు. •

శ్రీ వెంకటేశ్వర పిక్చర్స "విచిత్ర ప్రేమ"

నటుడు సి. భాస్కరరావ్, పి. గోపాల కృష్ణరాజు శ్రీ వెంకటేశ్వర పిక్చర్స్ పేరిట తమ తొలి చిత్రం "విచిత్ర ప్రేమ"ను త్వరలో విడుదల చేయనున్నారు. టి. ఆర్. రామన్న దర్శకత్వంలో, దాసం గోపాలకృష్ణ రచనతో దాసం, ఆరుద్రల పాటల సాహిత్యంతో, ఎం. ఎస్. విశ్వనాథమ్, చక్రవర్తిల సంగీత సారథ్యంతో రూపొందించిన యీ చిత్రం ఆదినుంచీ ఉద్వేగం కలిగిస్తుంది. హుషారిస్తుంది. భర్త దుర్మార్గుడని హంతకుడని, లోకభయంకరుడని తెలిసినా ఆ భార్య ఏం చేయగలుగుతుంది? లేని దోషం నెత్తి కెక్కించుకుని ఊరు విడిచి అడవులు పట్టిన అమాయకుడికి విముక్తి వుంటుందా? అన్యాయాలు, అక్రమాలూ లేని అడవిలో స్వేచ్ఛగా ఆ వనమృగాలమధ్య పెరిగిన యువకుడు ఒక్కసారిగా నాగరిక జిలుగుల మధ్య చిక్కుకుంటే ఏమౌతాడు? ఇల్లాంటి తమాషాలతో విచిత్ర ప్రేమ నిండి వుంటుంది.

ముఖచిత్రాలు: శ్రీ పద్మావతీ ఫిలిమ్స్‌వారి "అందరికీ మొనగాడు"లో భారతి—వెన్నీరాఅడై నిర్మల

నిప్పురవ్వలు

"ఎప్పుడు మీ పిక్చరు ప్రారంభం?" అని అడిగితే రాజుబాబు చెయ్యెత్తి నమస్కారం పెట్టి "ఇప్పట్లో లేదు మానేశాను" అన్నాడు. "తీసేవాళ్ళని చూస్తున్నాంగా?—ఆ యిబ్బందులు నేను పడలేను" అన్నాడు నవ్వుతూ. "హాయిగా కమ్మగా పనిచేసుకుంటూ పని అయిన తర్వాత ఇంటి పట్టుకు చేరకుండా ఎందుకా బాధ?" అన్నాడు.

మంచి రియలైజేషన్ వచ్చింది. రాజుబాబులో. సాటి నటులందరూ నిర్మాతలై పోతున్న యీ రోజుల్లో తనూ ఓ నిర్మాత అయిపోవాలి వెంటనే అనుకున్నాడు. ఓ పిక్చరు తీస్తే లాభాలు వస్తే లక్షలు వస్తాయి.ఎన్ని పిక్చర్లు చేస్తే లక్ష వస్తుంది? అని ఓ సినిమా తియ్యాలనుకుని వుంటాడు మొదట. కాని ఒక పిక్చర్లో లాభాలే వచ్చినా రెండో పిక్చరు దెబ్బతింటే లేకపోతే మూడో పిక్చరు దెబ్బతింటే వచ్చే నష్టం ఎంత? అన్నది పరిశీలించి ఉంటాడు. కొందరు సాటి నటుల్ని నిదర్శనంగా చూసుకుని ఉంటాడు. "నా కెందుకా బాధ?" అనుకున్నాడు. కనుకనే "ప్రస్తుతానికి" అది విరమించడం. రాజుబాబు చాలా మంచిపనే చేశాడు. అదృష్టం అనేది కలిసొచ్చే రోజు వస్తే దానంతట అదే కలిసొస్తుంది. అది రాకుండా—రావాలని బలాత్కారం చేసి నిర్మాతలై పోతే అయిపోయిన వాళ్ళ బాధలూ అప్పులూ కళ్ళ ముందు కనిస్తూనే ఉన్నాయి పరిశీలకులకు!

* *

"మాయని మమత" అధినేత శ్రీ పంతులు యీ ఫీల్డుకి వచ్చిన కొత్తలో మంచి 'హజం'తో వచ్చాడు. ఒక నిర్మాత వద్దకు ఆయన వచ్చినప్పుడు కాగడా శర్మ కూడా అక్కడున్నాడు. ఆ నిర్మాత శర్మను పంతులుగారికి పరిచయం చేశాడు. పరిచయం చేసుకుంటూనే ఆయన—"అయితే నేను సినిమా తీసినా ప్రభ పత్రికలకు తప్ప పబ్లిసిటీస్ యింకెవరికీ యివ్వదల్చుకోలేదు. నిర్మొహమాటంగా చెబుతున్నాను" అన్నాడు! గొల్లున నవ్వాడు పరిచయం చేసిన నిర్మాత. "కాగడా శర్మ పదిహేనేళ్ళ క్రితం ఇక్కడకు వచ్చాడు. పదిహేనేళ్ళనుంచీ పత్రిక నడుపుతున్నాడు. యీరోజు కాకినాడనుంచి మీరొచ్చి పబ్లిసిటీ యిస్తారని అతడీ వూరు రాలేదు" అన్నాడు. దాంతో పంతులు బిక్కమొగం వేశాడు. కేవలం అమాయకుడు. లేకపోతే అలా అని ఉండేవాడు కాదు తొలి పరిచయంలోనే. ఇక్కడందరూ ఆయన డబ్బులకోసం ఆశపడే వాళ్ళే అన్న నమ్మకంతో వచ్చి ఉంటాడు మద్రాసుకి! నిజానికి ఆ నమ్మకమే నిజమైంది. లక్షో పదిలక్షలో తెచ్చాడు. ఆర్పుకున్నాడు. చాలా ఇబ్బందులు కూడా పడ్డాడు.పత్రిక్కీ ప్రభకీ తప్ప యింకెవరికీ పబ్లిసిటీస్ ఇవ్వలేదు. మాట నిలబెట్టుకున్న పంతులు ఆయన! చివరికి పరిశ్రమ మీద మరోసారి "మమత" కలగనిస్థితిలోనే వెళ్ళిపోయాడని వార్తలు. ఆ మమత మాసిపోయి ఉండాలి. "మాయని మమత" కు ప్రజలు కూడా మనసివ్వలేదు. ఇలా ఉంటాయి కొంతమంది నిర్మాతల అర్బాటాలు. లక్ష రూపాయలు తేగరిగితే చాలు. ఎవరూ కనబడరు కొందరి కళ్ళకి.

* *

"రౌడీ రాణి" విజయలలితకు మంచి పేరు తెచ్చింది. అందులో ఆమె ఆ పాత్రను అద్భుతంగా చేసింది. ఆమెకు అభిమానులూ అభిమాన సంఘాలూ విరివిగా ఏర్పడ్డాయి. రౌడీరాణికి ముందునుంచీ ఆమెకు కథానాయికి వేషాలు వెయ్యాలని ఉండేది. కాని కామెడీ పాత్రలు సెక్సు పాత్రలూ వేసే వాళ్ళకి ఒక పట్టాన హీరోయిన్ వేషాలు యివ్వదు తెలుగు పరిశ్రమ. శ్రీ పూర్ణచంద్రరావు ధైర్యం చేశారు. అది కూడా పెద్ద ధైర్యం అనదగినది కాకపోయినా ధైర్యమే అనాలి. కామెడీ వేషాల్లోంచీ ఆమె ఆ చిత్రంతో రౌడీ వేషాల్లోకి మారింది. అంతే. ఆ కథకు ఒక రౌడీ కథానాయికి గనుక కథానాయికగా పేరు తెచ్చుకుంది. ఆ పేరు చూసే ప్రస్తుతం కొంతమంది నిర్మాతలు ఆమెకు అవే పాత్రలు యిచ్చి సినిమాలు తీస్తున్నారు. రౌడీరాణి వంటి మరికొన్ని పాత్రల్లో ఆమెను త్వరలో చూడబోతున్నాం మనం. రౌడీ రాణికి తెచ్చుకున్నంత పేరు ఆమె యీ చిత్రాల్లో కూడా తెచ్చుకోవచ్చును. విజయలలితను ఎన్ని విధాల ఎన్ని రకాల ఎక్స్‌ప్లాయిట్ చెయ్యాగలరో అన్నివిధాలా రౌడీ రాణిలో ఎక్స్‌ప్లాయిట్ చేసేశారు. ఇంకేమైనా వెరైటీ ఉంటే రానున్న ఒకటి రెండు చిత్రాలతో అది కూడా తీరిపోతుంది. ఆ తర్వాత యీ రౌడీ వేషాలు కూడా స్టేల్ అవుతాయి. తప్పదు. అప్పుడేమిటి చెయ్యవలసింది? ఇది విజయలలిత ఇప్పుడే ఆలోచించుకోవాలి.

స్టీరో టైపు పాత్రల్లో రంగారావంత మహానటుడే స్టేల్ అయిపోతున్న రోజులివి. విజయలలిత అంతకంటె తొందరగానే స్టేల్ అవుతుంది రౌడీపాత్రల్లో. అంతే కాదు. విజయలలిత హీరోయిన్ కావడానికి యిప్పుడు పూర్వంకంటె అవకాశాలు ఎక్కువ ఉంటాయి. హాస్య పాత్రలు ధరించి సెంటిమెంటల్ కథానాయికగా రాణించవచ్చునేమో గాని 'రౌడీ వేషాలు పదేపదే వేసేసిన తర్వాత అది అసంభవం అవుతుంది. రౌడీ వేషాల్లో చూసిన ప్రజలు రేపు ఆమె ఎంతబాగా చేసినా సెంటిమెంటల్ పోషన్స్‌ను ఆమోదించే అవకాశం ఉండదు. అది ఆమె గుర్తించుకోవాలి. మరో సంగతి. తను ఆల్ రౌండ్ కథానాయికని అనుకుని ఆమె తను యింతవరకు చేస్తున్న వేంప్ మాదిరి పాత్రలను త్రిప్పికొడుతున్నట్టు కనిపిస్తోంది. ఆ సంగతి స్పష్టంగా చెప్పలేక నిర్మాతలను రేపు కాల్‌షీటు అనగా యెగగొట్టి ఇబ్బంది పెట్టి తప్పించుకుంటున్నట్టు తెలుస్తోంది. తనకు నచ్చని పాత్రలు వచ్చినప్పుడు మొదటే ఒద్దంటే సరిపోతుంది. అంతేగాని ఒప్పుకుని-చివరినిమిషంలో దొంకదార్లు వెదకి తప్పించుకో చూడడం మంచిపని కాదు. ఆమె హీరోయిను కావాలనుకోవడాన్ని శతధా అందరూ ఆమోదిస్తారు. సహకరిస్తారు. కాని ఇప్పుడు తను వేస్తున్నవి రేపు సెంటిమెంటల్ హీరోయిన్ కాగల పాత్రలేనా అన్న ఆత్మ విమర్శను ఆమె చేసుకోవాలి. లేకపోతే అటూ యిటూ కూడా రేపు దెబ్బ తినవచ్చు!



హీరోయిన్ పాత్రలకే ప్రయత్నిస్తే విజయలలిత తప్పకుండా హీరోయిన్ అవుతుంది. కాని యిప్పుడు చేస్తున్న "రౌడీ" వేషాలు అందుకు అవకాశ మిస్తాయా అన్నదే ప్రశ్న!

* *

1970 లో దాదాపు 50 చిత్రాలు తెలుగులో నిర్మించబడ్డాయి. ఇందులో 30 చిత్రాలు మట్టికొట్టుకు పోయాయి. ఒక్కొక్క నిర్మాతకు లక్షనుంచి నాలుగు లక్షల వరకూ నష్టం తప్పదు. ప్రముఖ హీరోలు నటించిన చిత్రాలు కూడా యే రెండు మూడో తప్ప పెద్దగా లక్షలార్జించినవి లేవు. వీరి చిత్రాలు కూడా నాలుగింట మూడు వంతులు "అసలు" అయే చిత్రాలే కావడం గమనించదగ్గ మార్పు. నాగేశ్వర్రావు ధర్మదాతా రామారావు కోడలు దిద్దిన కాపురం విశేషంగా ఆర్జించిన చిత్రాలు. అంతే. "మనుషులు మారాలి" ఇన్‌స్పిరేషన్‌తో ప్రజల్ని బ్రెయిన్‌వాష్ చేసి డబ్బు గుంజుకుందుకు ఉద్దేశించి నిర్మించబడ్డ చిత్రాలు కూడా ఒకటి రెండు దెబ్బ తిన్నాయి. అనుకోకుండా చలం అనూహ్యమైన విజయాన్ని సాధించుకున్నాడు "సంబరాల రాంబాబు" తో. పగసాధిస్తా జగజెట్టీలతో క్రైయిమ్ యుగం స్టార్ట్ అయి రౌడీరాణితో రౌడీరాణుల యుగానికి మళ్ళింది వాతావరణం. ఫోక్‌లోర్ చిత్రాలను చావు దెబ్బ తినిపించింది యీ సంవత్సరం. ఎంత బాగా తీసినా సరే ఫోక్‌లోర్ అంటే చాలు జనం థియేటర్ల ప్రాంతాలకు రావడం మానేశారు. చిన్న హీరోలు ముగ్గురూ నటించిన చిత్రాలు కొన్ని మాత్రం నిర్మాతల్ని నిలబెట్టాయి. కొంతమంది నిర్మాతలు పల్టీ కొట్టారు. "కథ బాగుండాలి. కథనంలో వెరైటీ ఉండాలి. పాత్రధారులెవరైనా బాధ లేదు. కొద్దో గొప్పో టేలంటు చూపిస్తే చాలు" అన్నారు ప్రజలు. ఇంతగా ఇన్ని చిత్రాల ద్వారా విశదీకరించినా అర్థం కాలేదు పరిశ్రమకు!గుడ్డివాడికి దీపం చూపించినట్టుంది!

* *



గత సంచిక ఎడిటోరియల్‌లో మేము వూహించినట్టుగానే ప్రధాని యిందిరా గాంధీ పార్లమెంటును డిజాల్వుచేసి ఎలక్షన్స్ జరిపిస్తోంది. "ఏ పార్టీ కావాలి మీకు?" అని అడగడానికి కాదు. "నేను కావాలా వద్దా" అన్నది తేల్చుకుందుకు. యీసారైనా ప్రజలు అబద్దాల్ని ఆదరించక నిజంకోసం నిలబడి ఓట్లేస్తే బాగుంటుంది!!

వార్తలు-విశేషాలు

కొత్త హీరోల నీతి నిజాయితీ

రాయలసీమలో శ్రీ హెచ్. వి. సంజీవ రెడ్డి శ్రీ ఎం. లక్ష్మీకాంత రెడ్డి గత రెండు దశాబ్దాలుగా ఎగ్జిబిటర్స్‌గా వ్యాపార రంగంలో ప్రముఖపాత్ర వహిస్తున్నారు. సంపన్నులు భూస్వాములు అయిన వీరుభయులూ సాహితీ పిపాస కలవారు. శ్రీ లక్ష్మీకాంతరెడ్డికి సంగీతమన్నా విశేషాసక్తి. ఆయన కర్నూలు జిల్లా పరిషత్ ఛైర్‌మన్ కూడా. కర్నూలులోని నవరంగ్ అలంకార్ గుంతకల్లు లోని రీగల్ బళ్లారిలోని ప్రభాత్ థియేటర్లు వీరివే.

వీరికి చిత్రనిర్మాణ రంగంలో కూడా ప్రవేశించాలనే తలపు కలుగడం కొత్త పోకడలతో చిత్రనిర్మాణం జరుప నుద్యమించడం చిత్రపరిశ్రమలో నవోదయానికి నాందిగానే మనం భావించాలి. రాయలసీమ డిస్ట్రిబ్యూటర్స్‌లో ప్రముఖుడైన శ్రీ ఎమ్. నారాయణరెడ్డి యీ పూనికకు కారకుడు. ఆయనకు యీ సంస్థతో అన్ని విషయాల లోనూ ప్రమేయమున్నది.

వీరు శ్రీ సంగీతం శ్రీనివాసరావును దర్శకునిగా నియోగించారు. 'సంస్కార' కన్నడ చిత్రం దర్శకత్వం నెరపి ఆయన యావద్భారత ఖ్యాతి గాంచారు. పోస్టల్ ఆడిట్‌లో ఉద్యోగిగాయున్న యీ మేధావిని శ్రీ కె. వి. రెడ్డి సినిమా పరిశ్రమలో ప్రవేశించేట్టు చేశారు. ఆయన వద్దనే అసోసియేట్ డైరక్టర్‌గా పది సంవత్సరాలపైన పనిచేశారు శ్రీ శ్రీనివాసరావు.

ఈ చిత్రానికి రచయిత శ్రీ పింగళి నాగేంద్రరావు అకుంఠిత దీక్షతో పనిచేసి ఆయన స్క్రిప్టు పని పూర్తిచేశారు. మార్చి నెలనుండి షూటింగ్ ప్రారంభమవుతుంది. సంగీతం ఎస్. రాజేశ్వరరావు.

ఈ చిత్రంలో యిద్దరు నాయక పాత్రధారులను నూతనంగా పరిచయం చేయబోతున్నారు. ఇతర ప్రధాన పాత్రలకు సిద్ధహస్తులైన పేరుమోసిన ప్రజ్ఞావంతులను నియోగించాలని నిర్మాతల సంకల్పం.

శ్రీ కె. వి. రెడ్డి నిర్మించిన ఎన్నో చిత్రాలకు నిర్మాణ నిర్వహణ నెరపి ఎన్నో శాఖలలో ఆయన వద్ద శిక్షణ పొందిన శ్రీ శంకరరెడ్డి వీరికి చిత్రనిర్మాణ సారధిగా వ్యవహరించనున్నారు.

అత్తలూ-కోడళ్లు పది రీళ్లు పూర్తి

నందినీ ఫిలింస్‌వారు సరికొత్తపంథాలో రమ్యంగా నిర్మిస్తున్న "అత్తలూ కోడళ్లు" చిత్రం ఇప్పటికప్పుడే పది రీళ్ళు పూర్తయింది.

నవంబరు, డిసెంబరు నెలల్లో జరిగిన షూటింగ్ షెడ్యూల్సులో కొన్నిరసవత్తర సన్నివేశాలను దర్శకులు పి. చంద్రశేఖర రెడ్డి మనోజ్ఞంగా చిత్రీకరించారు.

ఇంటింటా—ప్రతి యింటా పెత్తనం కోసం అత్తా—కోడళ్ళ మధ్య సాగే ఘర్షణల్ని వాటి పర్యవసానాల్ని కొంగ్రొత్త రీతుల్లో నవరసభరితంగా — ప్రయోజనాత్మకంగా చిత్రిస్తున్న యీ చిత్రంలో— సూరేకారం పాలు హెచ్చయిన సూర్యకాంతంలాంటి పిసినిగొట్టు, అంతకు మించిన ఛాయాదేవిని మంచికోసం కష్టాలను కావలించుకొనే—నిర్మలమైన మనస్సుగల నిర్మలవంటి ముగ్గురత్తలూ—సాటి కోడళ్ళకు దీటైన వాణిశ్రీ, విద్య సంస్కారాలతోపాటు వినయ విధేయతలు గల-మణిమాల—అతిగారాబంతో పెంచడంతో మూర్ఖత్వంగలలీలారాణి-ముగ్గురు కోడళ్ళు—ప్రతి యింటికీ-ప్రతివారికీ— చక్కని సందేశాన్నివ్వనున్నారు.

వర్ధమాన నటి వాణిశ్రీ నటన యీ చిత్రంలో హైలైట్‌గా భావిస్తున్నారు. అనేక పరిషత్తు నాటకాల్లో బహుమతుల నందిన నూతన నటి లీలారాణి రాజబాబు సరసన ప్రతిభావంతంగా నటిస్తోంది. "మనుషులు మారాలి" నటి శ్రీమతి నిర్మల అభినయం ప్రేక్షకుల మన్ననల్ని మరింతగా పొందగలదు.

శరవేగంతో నిర్మితమవుతున్న ఈ చిత్రం అవుట్‌డోర్ షూటింగ్ రెండు పాటల రికార్డింగ్ జనవరిలో జరుగనున్నాయి.

కృష్ణ నాగభూషణం సూర్యకాంతం ఛాయాదేవి వాణిశ్రీ అల్లు రామలింగయ్య చంద్రమోహన్ రాజబాబు పెరుమాళ్ళు కె. వి. చలం రావికొండలరావు మొదలగు వారంతా తారాగణం.

దర్శకులు పి. సి. రెడ్డి బి. ఏ.

ఉత్తమచిత్ర వారి మనసూ-మాంగల్యం

ఉత్తమచిత్రవారు సహజ సన్నివేశాలతో రూపొందిస్తున్న సాంఘిక చిత్రం "మనసూ-మాంగల్యం". యీ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, రామకృష్ణ, చంద్రమోహన్, పద్మనాభం, రమణారెడ్డి, నాగయ్య, జమున, అంజలీదేవి, అనిత, గీతాంజలి, మణిమాల, సూర్యకాంతం మున్నగువారు నటిస్తున్నారు. ప్రసిద్ధ దర్శకులు ప్రత్యగాత్మ దర్శకత్వం వహించే యీ చిత్రానికి వారి కుమారు కె. శ్రీనివాసరావు కథను రూపొందించారు. సంభాషణలు ఆత్రేయ రచించగా, పాటలను దాశరధి, ఆత్రేయ వ్రాశారు. సంగీత సరగాలను పెండ్యాల శ్రీ నాగేశ్వరరావు సమకూర్చారు.

తుదిమెరుగుల్లో "కథానాయకురాలు"

సరికొత్త బాణీలో ప్రేక్షకుల అభిరుచుల కనుగుణంగా శ్రీ సరస్వతి చిత్ర వారు నిర్మిస్తున్న "కథానాయకురాలు" చిత్రం షూటింగ్ దాదాపు పూర్తయింది.

డిసెంబరులో జరిగిన షూటింగ్‌లో మహాకవి శ్రీ శ్రీ రచించిన వ్యంగ్యాత్మక నృత్యగేయం 'అభినవ ప్రహ్లాద'ను వాణిశ్రీ రాజబాబు మోదుకూరి సత్యం బేబీ మున్నీలపై క్రొత్త టెక్నిక్‌తో ప్రమోద భరితంగా చిత్రీకరించారు.

పెళ్ళికి తన తల్లిదండ్రులు నిరాకరించిన కారణంగా ప్రియురాలు విషం మ్రింగి చనిపోయిన వార్త విని ప్రియుడు రాజబాబు-తనూ చనిపోవడానికి నిశ్చయించి సజీవ సమాధికై తనకు తగ్గ కొలతలతో గొయ్యి త్రవ్వుకొన్న దృశ్యం. బ్రతికుండగా అన్నం పెట్టని తన తలిదండ్రులు తన 'దినం' మాత్రం ఏం చేస్తారని తనకుతనే అడ్వాన్స్‌గా శ్రాద్ధం పెట్టుకొన్న నవ్వుల విచిత్ర సన్నివేశాన్ని—ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వేలా వినోదాత్మకంగా సెల్యులాయిడ్‌పై మలచడమయింది.

అవుట్‌డోర్‌లో— శోభన్‌బాబు రావు గోపాలరావులపై వాటర్ ఫైటింగ్‌ను సంభ్రమాశ్చర్యాలు గొల్పేలా దృశ్యీకరించారు.

నృత్యం గేయంలో హిరణ్యకశిపునిగా నవసమాజ నిర్మాత నెహ్రూగా—వాణిశ్రీ అభినయం వేషధారణ-ఆమె నట జీవితంలోనే అపూర్వమంటున్నారు. ప్రహ్లాదునిగా బేబీ మున్ని చక్కగా నటించింది.

జనవరిలో ఎడిటింగ్, రీ రికార్డింగ్ వగైరా తుదిమెరుగులు దిద్ది త్వరలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు గావిస్తున్నారు.

నవరసాలు చిలికించే నాయకీ నాయకులుగా వాణిశ్రీ శోభన్‌బాబు ప్రతిభావంతంగా నటిస్తున్నారు.

సహ తారాగణం నాగభూషణం అల్లు రామలింగయ్య రాజబాబు పెరుమాళ్ళు రామ్మోహన్ ఛాయాదేవి పుష్పకుమారి జ్యోతిలక్ష్మి విజయశ్రీ వరలక్ష్మి బేబి బ్రహ్మాజీ బేబి గౌరి బేబి మున్నీ....

రావు గోపాలరావు సి. హెచ్. కృష్ణమూర్తి కాకరాల మోదుకూరి సత్యం జూ.భానుమతి నవీన లక్ష్మి మొదలగువారు.

మాటలు రెంటాల గోపాలకృష్ణ ఛాయ ఎస్.ఎస్. లాల్ నిర్మాతలు గిడుతూరి సూర్యం నల్ల వెంకట్రావు.

'మాతృప్రేమ'

భాను మూవీస్ బ్యానర్‌తో శ్రీ పతకమూరి సుబ్బారాయుడు సమర్పిస్తున్న చక్కని సంచలన చిత్రం 'మాతృప్రేమ' షూటింగ్ ప్రారంభోత్సవం డిసెంబరు 28 న ఎ. వి. ఎం. స్టూడియోస్‌లో నిరాడంబరంగా జరిగింది.


శ్రీ పతకమూరి సుబ్బారాయుడుగారు దీపారాధన గావించిన అనంతరం-ప్రధాన భూమిక నిర్వహిస్తున్న నటి సావిత్రిపై చిత్రీకరణతో షూటింగ్ ఆరంభమయింది.

శ్రీయుతులు రాజేంద్ర ప్రసాద్ సుబ్బారావుగార్లు, దర్శకులు తాతినేని రామారావు చిత్రంలోనటిస్తున్న నటీనటులు- చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సాంకేతిక నిపుణులుప్రారంభోత్సవానికి విచ్చేశారు. *



సువిశాల సౌందర్యాల్లో దేవికను మించిన అతిలోక రంభ మనకు లేదు. తిరుపతి కొండలమీద పోతుంటే కనుపించే ప్రకృతి రామణీయకతలలోని ఎత్తు పల్లాలన్నీ తెచ్చిపరచి ప్రాణం పోసినట్టుంటాయి యీ అందాలు. అందాలు నిలువునా పరుచుకుని నిరీక్షిస్తోంది ఎవరికోసమో! ఇంతకంటె బలసంపన్నుడూ అదృష్ట జాతకుడూ అయివుండాలి ఒక్కసారైనా అక్కున చేర్చుకుందుకు! "రాజకోట రహస్యం"లో దేవిక.

చిత్రం: ఆదుర్తి డూండీల ప్రారం



నూరిన చాకులా వుంది సలీమా. ఆ చూపులూ ఆ పెర్సనాలిటీ నిలువుగా చీరిపారేస్తాయి ఎంతటి మగవాణ్ణైనా. సత్య నారాయణఎంత? సినిమాలకోసం దుష్టపాత్రలు వేస్తున్నాడేగాని నిజానికి అంతమంచివాడు యింకొకడుండడు. చూద్దాం- యీ స్త్రీలోలతఅతన్ని ఎటునడిపిస్తుందో! "పట్టినదల్లా బంగారం"లో ప్రేక్షకుల గుండెలు తూట్లుపడే ఒక రసవత్ ఘట్టం!

★

తెలుగులో తొలిసారిగా కృష్ణ తీస్తున్న "కౌబోయ్" సైపు సాహసిక యితివృత్తం నిర్మాణ రంగంలో పడింది.

జనవరి 9వ తేదీ ఉదయం వాహినీ స్టూడియోలో యీ చిత్రం సెట్స్‌మీదకు వెళ్ళింది.

శ్రీ కె. ఎస్. ఆర్. దాసు తనకు "గర్వ కారణం" అంటూ దర్శకత్వం వహిస్తున్న యీ చిత్రానికి రాజ్యలక్ష్మి అధినేతలలో ఒకరైన శ్రీ డూండీ స్విచ్ ఆన్ చేశారు. శ్రీ ఆదుర్తి సుబ్బారావు తొలిషాట్‌కు క్లాప్ కొట్టారు.

ప్రారంభోత్సవం చేస్తున్న శ్రీ ఆదుర్తి ముఖం చూసిన వాళ్ళందరికీ ఆనంద భాష్పాలు రాలాయి అంటే అతిశయోక్తి ఆయనలోనూ అదే ఆనందం తాండవించిం దాక్షణంలో.

* * *

"ఇటువంటి (ఆదుర్తి) మంచి మహనీయుడి మీద కాగడా గత సంచికలో వచ్చిన విమర్శచూసి చాలా బాధపడ్డాను" అన్నారు శ్రీ విఠలాచార్య. "అఫ్ కోర్సు! అది మీరు రాయలేదనుకోండి. ఎవరో వ్రాశారు. మీరు వేశారు. కాని అలాటి విమర్శలు మాత్రం కాగడాలో రాకూడదు" అన్నారాయన. "ఉత్తరాది దక్షిణాది ఫీలింగ్స్ విపరీతంగా ఏర్పాడ్డాయి యీ మధ్య ఉత్తరాది హిందీ పరిశ్రమలో. దక్షిణాది వాళ్ళు చొచ్చుకు పోవడాన్ని ఉత్తరాది వాళ్ళు హర్షించడం లేదు. అందుచేత ఆదుర్తి



మహానటి. మహానటుడు. వచ్చినతేడా దేవుడి గుళ్ళోనే వచ్చింది! జమున నిమ్మకు నీరెత్తినట్టు వుంది. ఆడదెప్పుడూ అంతే. నక్సలైట్స్ మెరుగనిపిస్తారు దోచుకోవడంలో. బుద్ధుడు ... అమాయకంగా ముఖం పెట్టడంలో. నాగేశ్వర్రావు ఆవేశపరుడు. కరిచేలావున్నాడు పోజు ... చేసిందో విశ్వభారతీవారి చిత్రంచూస్తే తెలుస్తుంది.



అంత అందగత్తె రాజశ్రీ కూడా చెయ్యి చూపించుకోవలసి వచ్చిందంటే ఆ బుర్రలో పడ్డవాడెవడో పెద్ద దక్షిణ నాయకుడై ఉండాలి. ఆడదెందుకో అపరగోపాలకృష్ణుడన్న వాడికే మనసిస్తుంది సహజంగా. శ్రీ తోట సుబ్బారావు "పట్టినదల్లా బంగారం"లో రాజశ్రీ చెయ్యి చూపించుకుందుకు కారణం ఏమిటో తెలుసుకోవచ్చు!

కాదు. ఆయన "తేనె మనసులు" చిత్రంతో దాదాపు యిరవై మంది కొత్త నటీనటుల్ని తెచ్చారు. ఆ తర్వాత ఆంధ్ర దేశంలోని ఒక పట్టణంలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ ఆయన ఒకమాట అన్నారు. "నేను యిరవై మందిని తెచ్చాను. ఇందులో ఏ ఒకరైనా నిలబడి పైకివచ్చి ఆ ఆనందంలో నాకూ భాగమిచ్చిన నాడే నా కృషి చరితార్థమైనట్టు. నాడే నేను ఆనందించేది. ఆ సుదినం కంటె నేను నా జీవితంలో కోరుకునేది మరి ఏదీలేదు" అన్నారాయన. జనవరి 9వ తేదీని ప్రారంభమైన కృష్ణ పూర్తి రంగుల చిత్రానికి క్లాప్ కొడుతున్నప్పుడూ కృష్ణఆయనకు పూలమాల వేసి ఆశీస్సులకు మోకరిల్లినప్పుడూ శ్రీ సుబ్బారావు ముఖంలోని ఆనందం వర్ణించలేనిది. అలాగే కృష్ణకు "గూఢచారి 116"తో అవకాశ మిచ్చిన శ్రీ డూండీ కూడా.

వంటి దర్శకులమీద కిట్టని ప్రచారం చెయ్యవచ్చు. అక్కడి పత్రికలు రాయవచ్చు. అదే బాటలో నడిస్తే మన గొప్ప ఏమిటి?" అన్నారాయన కాగడాలో ఒక పాఠకుడు చేసిన విమర్శను విమర్శిస్తూ.

"ఆదుర్తి నిజంగా మహనీయుడు. ఎవరు చేశారు పరిశ్రమకు కొత్త వాళ్ళని తేవడంలో అంత త్యాగం? ఏం బావుకున్నాడు ఆ చిత్రాలవల్ల? అయినా లాభం ముఖ్యం కాదనుకుని పరిశ్రమను పదిమంది తారలను తెచ్చి ముందుకు నడిపించాడు. అట్టి మహావ్యక్తికి పరిశ్రమ మాత్రమే కాదు పత్రికలు కూడా ఋణపడి వుండాలి." అన్నారాయన ఆవేశం ఆప్యాయతా నిలువునా పొంగుతూ.

"కాగడా మంచి పత్రిక, కాగడా కలంలో దూకుడూ ఒడుపూ వాడీ వేడీ సందేశం అన్నీ వుంటాయి. ఏది రాసినా మీరు

రాయండి. కాని ఎవ... వేసేస్తే ... అంటూ ... అభిమాన... కాలేక (... దనుకోం... వుంది. క...

*

"మా... తెలుసనీ ... ఫనీ నీమీ... కష్టాలొ... ఇప్పుడా ... వచ్చింది.

యీ ప... పోతూ... కున్నదీ... దూరం... లకు ... దక్కిం...

షి... నాదం... ఏడుకొ...

"... రామశ...

శ్రీ... శ్రీ వై... నిలయ... వాహి... మయి... సయ్యా... చేయన...

...డీల ప్రారంభం : విఠలాచార్య విమర్శ:

ఆయనలోనూ అదే ఆనందం తాండవించిం దాక్షణంలో.

* * *

"ఇటువంటి (ఆదుర్తి) మంచి మహనీయుడి మీద కాగడా గత సంచికలో వచ్చిన విమర్శచూసి చాలా బాధపడ్డాను" అన్నారు శ్రీ విఠలాచార్య. "అఫ్ కోర్సు! అది మీరు రాయలేదనుకోండి. ఎవరో వ్రాశారు. మీరు వేశారు. కాని అలాటి విమర్శలు మాత్రం కాగడాలో రాకూడదు" అన్నారాయన. "ఉత్తరాది దక్షిణాది ఫీలింగ్స్ విపరీతంగా ఏర్పాడ్డాయి యీ మధ్య ఉత్తరాది హిందీ పరిశ్రమలో. దక్షిణాది వాళ్ళు చొచ్చుకు పోవడాన్ని ఉత్తరాది వాళ్ళు హర్షించడం లేదు. అందుచేత ఆదుర్తి రాయండి. అంతా స్వీకరించేలా వుంటాయి. కాని ఎవరో ఏదో రాసేస్తే అది మీరు వేసేస్తే యిలాటి విమర్శలే వస్తాయి" అంటూ "అఫ్ కోర్సు! ఆదుర్తిగారిమీద అభిమానంతోనే ఆయన చిత్రాలకు దూరం కాలేక (తెలుగులో) ఆ విమర్శ నడిచిం దనుకోండి. అందులో ప్రేమ మాత్రమే వుంది. కాదనను" అన్నారు.


* * *

"మా శ్రేయస్సు మాకన్నా నీకే బాగా తెలుసనీ అందుకేం చేయాలో అదే చేస్తావనీ నీమీద నమ్మకంతో ఇన్నేళ్లుగా ఎన్ని కష్టాలొచ్చినా నిన్ను ఏదీ అడగలేదు. ఇప్పుడా నమ్మకం సడలిపోయే సందర్భం వచ్చింది. అభం శుభం ఎరుగని నా బిడ్డ యీ మనుష్యుల నమ్మకాలమధ్య నలిగిపోతూంది. నాకున్నదీ, నేను నా అనుకున్నదీ ఒక్క శాంతే! దాన్ని నాకు దూరం చేయకు. వీళ్ళ మూఢ నమ్మకాలకు బలి కానీకు. నా శాంతిని నాకు దక్కించు స్వామీ!"

షిప్పింగ్ కార్పొరేషన్ ఓనరు రంగనాదం (రంగారావు) భక్తి వినమ్రుడై ఏడుకొండల వాడిని ప్రార్థించాడు.

"కట్" అన్నారు దర్శకులు వైకుంఠ రామశర్మ.

శ్రీ గణేష్ చిత్రాలయ పతాకం క్రింద శ్రీ వైకుంఠ రామశర్మ నిర్మిస్తున్న 'శాంతి నిలయం' చిత్రానికి ది 24-12-1970 న వాహిని స్టుడియోలో షూటింగ్ ప్రారంభమయింది. మిత్రులు శ్రేయోభిలాషులు శ్రీ సయ్యద్ మీరా కెమెరా స్విచ్ ఆన్ చేయగా కుమారి చంద్రకళ క్లాప్ కొట్టారు.




...తేడా దేవుడి గుళ్ళోనే వచ్చింది! జమున నిమ్మకు నీరెత్తినట్టు నిర్మలంగా అమాయకంగా ...నక్సలైట్స్ మెరుగనిపిస్తారు దోచుకోవడంలో. బుద్ధుడు ఎందుకీవిడ ముందు అనిపిస్తుంది ...లో. నాగేశ్వరరావు ఆవేశపరుడు. కరిచేలావున్నాడు పోజు చూస్తే. సంగతేమిటో ఆవిడేం ...చూస్తే తెలుస్తుంది.

...వంటి దర్శకులమీద కిట్టని ప్రచారం చెయ్యవచ్చు. అక్కడి పత్రికలు రాయవచ్చు. అదే బాటలో నడిస్తే మన గొప్ప ఏమిటి?" అన్నారాయన కాగడాలో ఒక పాఠకుడు చేసిన విమర్శను విమర్శిస్తూ.

"ఆదుర్తి నిజంగా మహనీయుడు. ఎవరు చేశారు పరిశ్రమకు కొత్త వాళ్ళని తేవడంలో అంత త్యాగం? ఏం బావుకున్నాడు ఆ చిత్రాలవల్ల? అయినా లాభం ముఖ్యం కాదనుకుని పరిశ్రమను పదిమంది తారలను తెచ్చి ముందుకు నడిపించాడు. అట్టి మహావ్యక్తికి పరిశ్రమ మాత్రమే కాదు పత్రికలు కూడా ఋణపడి వుండాలి." అన్నారాయన ఆవేశం ఆప్యాయతా నిలువునా పొంగుతూ.

"కాగడా మంచి పత్రిక, కాగడా కలంలో దూకుడూ ఒడుపూ వాడీ వేడీ సందేశం అన్నీ వుంటాయి. ఏది రాసినా మీరు...



నిర్మాత శ్రీ తోట సుబ్బారావు లావైన రసహృదయుడు. చెఱకుల్లో చెప్పుకోదగ్గ బంగారు తీగసలీమా. యీ బంగారుతీగ వస్త్ర విసర్జన చేస్తే ఎలా వుంటుందో పైనున్న చిత్రలేఖనాన్ని బట్టి ప్రేక్షకులు వూహించుకుని ధియేటర్లు పాడుచెయ్యవచ్చు! ఇంత వరకూ "రంభోరువు"ల్నే మెచ్చుకుంది కవితాలోకం. "తొడపల్చన"లోని స్వారస్యాన్ని చూడచ్చు "పట్టిందల్లా బంగారం"లో!

★



ఫరవాలేదు. విజయశ్రీ కూడా కొంత కండపట్టినట్టే కనిపిస్తోంది యిటీవల. పని ఎక్కువైనప్పుడు రెస్ట్‌లెస్‌నెస్‌వల్ల చిక్కుతారెవరైనా సహజంగా. సినిమా తారలు మాత్రం అలా కాదు. పని ఎక్కువైనకొద్దీ నున్నబడతారు. పెళుసెక్కుతారు. అంతా ఫ్రూట్ జ్యూస్ మహాత్మ్యం! సంబరాల రాంబాబుతో "ప్రముఖ" స్థానానికి చేరిన చలంతో విజయశ్రీ ఆప్యాయతలు యివి. "పట్టినదల్లా బంగారం"లో—

రివ్యూ

తెలుగు తెర గర్వించదగ్గ దర్శకుడు శ్రీ రాజేంద్రప్రసాద్

"దసరా బుల్లోడు" సమీక్ష


నిర్మాత శ్రీరాజేంద్రప్రసాద్ తెలుగు తెర గర్వించదగ్గ దర్శకులుకూడా అని నిరూపించుకున్నారు 'దసరా బుల్లోడు' చిత్రంతో. అతిశయోక్తికాదు.

'దసరా బుల్లోడు' కథ చెప్పాలంటే అతి చిన్నది. రాధా నిర్మలా ప్రాణస్నేహితురాళ్లు. ఇద్దరూకూడా ఒకేపురుషుడు గోపీని ప్రేమిస్తారు. నిర్మల తనకు కేన్సర్ అని తెలుసుకోవడంతోబాటే రాధకూడా గోపీని ప్రేమిస్తోంది అని తెలుసుకుంటుంది. చచ్చిపోతానన్న భయం కారణంగా నిర్మల గోపీని రాధకిచ్చెయ్యాలనుకోదు. రాధ అంటే నిర్మలకు అంత యిష్టం. అంత ప్రేమ. రాధసుఖమే తన సుఖం అనుకుంటుంది. అందుకై గోపిని రాధకు త్యాగం చెయ్యాలనుకుంటుంది. రాధ కూడా నిర్మలవంటిదే. నిర్మల గోపీని ప్రేమించిందనీ వారిద్దరికీ పెళ్ళి జరపాలనుకుంటుంన్నారనీ వింటుంది. కథాంతానికి యిద్దరూ కూడా గోపీమీద ఒత్తిడి తెస్తారు. రాధకిచ్చినమాట ప్రకారం గోపీకి నిర్మల బ్రతకాలి. నిర్మలకిచ్చిన మాట ప్రకారం రాధను పెళ్ళిచేసుకోవాలి. చివరికి రాధా గోపీలపెళ్ళి యిష్టంలేని నిర్మల తండ్రి పెనుమంటల్ని సృష్టించి సర్వనాశనం తలపెడతాడు.చనిపోతూ నిర్మల గోపీ రాధల్ని కలుపుతుంది. త్యాగమూర్తి నిర్మల సమాధి వద్ద ప్రేమతో మోకరిల్లిన రాధా గోపీలమీద "శుభం" వస్తుంది.

ప్రణయగాథలకు చెందిన మామూలు కథా కథనమేయిది.ముగ్గురిమధ్య ప్రేమలూ ఎవరో ఒకరు త్యాగం చెయ్యడం తక్కిన యిద్దరూ కులాసాగా వుండడం మనకు కథగా కొత్తకాదు. కాని యీ కథ నడిపిన కథనంలోనే వుంది స్వారస్యమంతా. ట్రీట్మెంటూ అనూహ్యామైన స్థాయిలో చిత్రీకరణా దాదాపుకమ్మని పదిపాటలూ నయనానందకరమైన రంగులూ కథలోని పాతదనాన్ని మరపించి ప్రేక్షకుణ్ని ప్రతిక్షణమూ ముందుకు లాక్కుపోతూ వుంటాయి. వెనక్కు తిరిగిచూడ నివ్వవు. విమర్శకు అవకాశ మివ్వవు.

యీ చిన్నకథను సుమారు రెండున్నర గంటల ముచ్చటగా చూపించడానికి నిర్మాతలూ దర్శకుడూ తీసుకున్న శ్రద్ధా సృష్టించిన పాత్రలతీరూ అనవసరమైన పాత్రల్ని కూడా అవసరమే అనిపించేంతగా మలచిన ధోరణీ అభినందనీయాలు.తక్కిన ప్రముఖ పాత్రల్లోని మరీ ఒకటి రెండు పాత్రలు కథలో సాధించింది ఏమీ లేకపోయినా.... వాటివల్లనే కథ నడవకపోయినా ఆ పాత్రల్నికూడా ప్రేక్షకుడు నిరాకరించడు. ఎందుకీపాత్ర అనిపించదు. కథాంతంవరకు గయ్యాళిగంపకు నోరులేని మొగుడుగా రంగారావు, గోపీమీద పెంచిన ప్రేమ వ్యక్తంచేస్తూ వుండడానికే ఉద్దేశించి సృష్టించబడ్డ గుమ్మడీ అంజలీ పవిత్ర ప్రేమలు నలగడానికీ నాశనం అయే పరిస్థితికి చేరడానికీ ఎవరో ఒక దుష్టుడుండాలిగనుక ఆ పాత్రలో నాగభూషణం. హాశ్యం అవసరమైన విశేషం గనుక పద్మనాభం అందరు వున్నారిందులో. కాని ఎవరిప్రతిభ వారు అతి తక్కువ పరిధుల్లో కూడా చూపించుకుంటూ రావడమే ఒక విశేషం.

స్థూలంగా చెప్పాలంటే యిందులో అక్కినేని నాగేశ్వరరావు అతికష్టపడి చెయ్యవలసింది ఏమిలేదు. కాని అడుగడునా అతడు కనుపించాలని హీరోయిన్స్‌కే కాదు ప్రేక్షకులకు కూడా అనిపించేంత రసస్ఫోరకంగా వినూత్నంగా సాగింది ఆ పాత్ర. ఆద్యంతం నాగేశ్వరరావు చాల గ్లామర్‌గానూ యిరవైఏళ్ళ వయస్సు తగ్గినట్టుగానూ చంద్రకళకుకూడా సరైన జోడు అని మనచేత మరోసారి నమ్మించేట్టుగానే సాగింది. గారాల బాబుగా పెరిగిన వాడుగానూ కాయ కష్టం ఎరగని చిలిపి చిన్నవాడుగానూ ఏ కష్టంవచ్చినా ఏ గుండె పగిలినా చలించిపోయే సున్నిత స్వభావుడుగానూ ఆయన అతిచక్కగా సుకుమారంగా నటించి దర్శకుడు వూహించిన పాత్రని మనకు హండ్రెడ్ పెర్సంటు యిచ్చాడు. దేవదాసులాంటి బరువులూ బాధలు అంతగా యిందులో మనకు రాకపోయినా మలచిన విధానంలో మాత్రం అంతగాకాకపోయినా కొంతగానైనా అంతర్లీనం అవుతాం అనడాని కెట్టి సందేహంలేదు.నిర్మలగా చంద్రకళ అతిసింపతిటిక్‌గా హృద్యంగా నటించింది. చిన్నారి అందాలతో సున్నితమైన హృదయంతో 'ఆడపడుచు'ను మించి రక్తి కట్టించింది. అలాగే వాణిశ్రీకూడా ఎంతో అలరించింది. ఇంట్రవెల్ వరకూ పిటపిటలాడే సొగసుల్నీ యింట్రవెల్ తర్వాత బాధాతప్త హృదయాన్నీ బాగా చూపించింది. ముఖ్యంగా నిర్మలకు కేన్సర్ అని తెలుసు కున్నప్పుడు ఆమె తిన్నషాక్‌ను ప్రెజంటు చెయ్యడానికి దర్శకుడు కాగుతున్న బూర్లుమూకుడు భగ్గుమనడం చూపించడం అమోఘం అనవచ్చు. ఇలాటి షాక్



మనోహర్‌కి మంచి విగ్రహం ఉంది. చక్కని వాచకం వుంది. అవకాశం బాగా లభిస్తే ప్రేక్షకుల్ని మెప్పించగల టేలంటు ఉంది. ఉన్నంతలో డైరెక్టర్లచేత సెహబాష్ అనిపించుకుంటున్నాడిప్పుడు "పట్టిందల్లా బంగారం" లోనూ మోడరన్ థియేటర్స్‌వారి క్రెయిమ్ చిత్రంలోనూ. "రేపు" మీద నమ్మకం వున్న యువ నటుడు.

ట్రీట్‌మెంటు యివ్వగలిగిన దర్శకుడు మనకింతవరకూ శ్రీధర్ ఒక్కడే కనుపించాడు అలాగే వందలాది జనం పెళ్ళిపందిట్లో వుండగా పందిరి అగ్నికి ఆహుతైపోతున్న భీభత్స ఘట్టం వాస్తవికంగా—ఆ మధ్య జరిగిన కృష్ణా జిల్లాలోని ఒక భీభత్సకాండ గుర్తుకు వచ్చేట్టుగా చిత్రీకరించారు.అభినందించ దగిన వాస్తవిక రూపకల్పన యిది క్షైమాక్సుకు!

చిత్రంలో పాటలు ఎక్కువగా అడుగడుగునా వున్నట్టు అప్పుడప్పుడు అనిపిస్తుంది ప్రేక్షకుడికి. కాని పాటలు ఎంత ఎక్కువగావున్నా ప్రతిపాటాకూడా బాగుండంవల్లా ప్రతిచోటా కన్నులపండువు చేసే అందాలూ దృశ్యాలూ వుండడంవల్లా ఎక్కడా ఏదీబోరు అనిపించదు. శ్రీ మహాదేవన్ కొందరికే మంచిసంగీతం యిస్తాడన్న బాధకలుగుతుంది ఈ చిత్రంచూస్తే చాలామంది నిర్మాతలకు. కాని ఏం చేస్తాం!

రంగుల్లో ఛాయాగ్రహణం—టేకింగూ చాలా బాగున్నాయి. టేకింగ్‌లో కథ అంతర్లీనం అయివుండడం — కథను మించిన రసపుష్టికూడా అక్కడక్కడ కనుపించడం చాలాకాలం తర్వాత యీ చిత్రంలోనే చూస్తాం మనం. మాటలు ప్రతి పాత్రకూ తూచినట్టు పడ్డాయి మొత్తంమీద ఏమిటీ కథలో కొత్తదనం అని విమర్శిస్తే ఏదీ నిలవదు. కాని ఏదో అంతా కొత్తగానూ కొత్తదనంగానే కనుపించి "బాగుంది!' అంటాం బయటకు వచ్చాక....

*

కళ కాదు వ్యాపారం!

"రహస్యం" చిత్రంలో కూచిపూడి నృత్యమును ప్రవేశపెట్టిన శంకరరెడ్డి మట్టికలసిపోయాడు. ఉన్నత ఆశయాలతో, వ్యయప్రయాసలతో నిర్మించిన ప్రాణమిత్రులు, మనసేమందిరం, ఏకవీర, మరోప్రపంచం, ఘోరపరాజయం పొందాయి. కారణమేమిటంటే వాటిలో ఎక్కడా రాక్ అండ్ రోల్ వంటి ప్రాశ్చాత్య నృత్యాలు లేకపోవటమే!

శ్రీ జగ్గయ్య అన్నట్లు కనకవర్షం కురుస్తుందంటే రతి రహస్యాలనుకూడా నిర్మాతలు చిత్రీకరిస్తారు.

శ్రీ ఆదుర్తి అన్నట్లు ఇది కళకాదు. వ్యాపారమే!


పి. ఆర్. చంద్,
తాడేపల్లి గూడెం.

అందరూ మెచ్చుకుంటున్న

మహోజ్వల పౌరాణికం



కాంతారావు గురించి కొన్ని కబుర్లు:



ప్రేక్షకుల దృష్టిలో కాంతారావు ఫోక్‌లోర్ హీరో. అదృష్ట వశాత్తో దురదృష్ట వశాత్తో తొలినుంచీ ఆయనకు లభించిన చిత్రాలన్నీ అవే. అయితే అందులోనే అంతవాడు లేడనిపించుకున్నాడు. సిలన్, ఎఫ్. ఎమ్. ఎస్, వగైరా ప్రాంతాలలో కాంతారావు చిత్రాలు తీసుకోవడం అంటే సినిమా వ్యాపారస్తులకు నల్లేరుమీద బండి. ఆయన చిత్రాలు కొనుక్కోవడం అంటే వాళ్లకో పండగ.

కాని—కాంతారావు స్వంతంగా చిత్రం తియ్యాలనుకున్నప్పుడూ తీసినప్పుడూ ఏం తీశాడు? "సప్త స్వరాలు" తీశాడు. ఎందువల్ల కత్తీకర్రా ఒదిలి పెట్టి సంగీతంలో పడ్డట్టు?

అదే అర్థం కాదు—ప్రేక్షకులకు అప్పటికీ యిప్పటికీ!

కాంతారావు ప్రజలనుకుంటున్నట్టు ఫోక్‌లోర్ హీరోయే. కాని కాంతారావు లోపలి కాంతారావు ఏమిటి? అన్న ప్రశ్నకు ఆయన "సప్త స్వరాలే" జవాబు. ఆయనలో అంతరాంతరాల్లోవున్న కళా పిపాసా కళాభిరుచీ క్లాసికల్ ఉేస్టూ అన్నిటినీ బయట పడేసింది ఆ చిత్రం. నిజానికా చిత్రంలో మంచి సంగీతం ఉంది. ఆయన ఉేస్టూ ఉంది. కాని ప్రేక్షకులు మీనుంచి మేము తాళం వేసుకుంటూ సంగీతం వినలేం అన్నటుగానే జవాబు చెప్పారు. లాభాలు లేవు—అప్పులు తప్ప!

అంత డబ్బు—స్వంతం—ఖర్చుపెట్టి అలాటి ఫలితం స్వీకరించవలసి వచ్చినప్పుడు మరొకరయితే కృంగిపోయేవారు. ప్రజల్ని తిట్టేవారు. "నేనెందుకు ఉత్తమ చిత్రాలు తియ్యాల"ంటూ విజయచిత్రలో ఆర్టికిల్స్ వ్రాసేవారు!

కాంతారావునుంచి మన కలాంటి రిజల్ట్సు రాలేదు. నవ్వుకున్నాడు బాధగానే. ప్రజలకి కావలసిందే మనం యివ్వాలి—కాని మనం యిచ్చేదికూడా వాళ్ళు స్వీకరించేలా—అనుకున్నాడు. మరోసారి ఉరిమాడు. "గండర గండడు" డబ్బు తెచ్చింది. ఇంక గండర గండడూ ఒద్దనుకున్నాడు. కమ్మటి సోషల్స్ తీద్దాం అనుకున్నాడు. పర్యవసానమే నేటి "ప్రేమ జీవులు."

ప్రేమ జీవులు మధురమైన ప్రణయగాధ. ఒక అమ్మాయి ఒక అబ్బాయిని ప్రేమిస్తుంది. అబ్బాయి అసహాయుడై దెబ్బ తీస్తాడు. ఆ అమ్మాయినే యింకో అబ్బాయి ప్రేమించి నిరాకరింపబడతాడు. ఎంతో త్యాగం చేస్తాడు ఆ యిద్దర్నీ కలపాలని. కాని విధి వెర్రి నవ్వు నవ్వింది. భగ్నప్రేమిక కూలిపోయింది—మనోహరంగా తీశారు యీ యితివృత్తాన్ని కాంతారావూ-దర్శకులు దాసూ కూడా.

రాగల "హృద్యమైన చిత్రాల్లో యిదొకటి" అనిపించుకుంటారు తప్పకుండా కాంతారావు. ఆయన విజయం పరిశ్రమలో "మంచికి విజయం."

"ప్రేమ జీవుల్లో యీ మధ్య అనేక చిత్రాల్లో మనకు కనుపించని సంగీత రస వాహిని ఉంది. అందుకు విజయా కృష్ణమూర్తి అభినందనీయుడు. మంచి గ్లామరుంది. అందుకు తనకంత చక్కని విగ్రహాన్నిచ్చినందుకు రాజశ్రీ దేవుణ్ని అభినందించాలి. ట్రాజడీ ఉంది. క్లైమాక్స్ చిత్రీకరణమీద ఆధారపడి ఉంటుంది ఎవరి అభిప్రాయమైనా. అదీ సంగతి!

ఎడిటర్స్ మెయిల్

కె. ఎస్. రావు, రాజోలు

ప్ర: ఎడిటర్ జీ! మీ కిష్టమైన ఒక స్వీట్ పేరు ఒకపువ్వుపేరు చెబితే! మీ రేమిటో చెప్పగలను: ఎలావుంటారో చెప్పగలను. చెప్పండి?

జః ఇష్టమైన స్వీట్ లిప్‌స్టిక్. ఇష్టమైన పువ్వు నైట్ క్వీన్. డబ్బు తప్ప అన్నీ వుంటాయి నాకు. మీరు చెప్పనక్కర్లేదు!

ప్ర: మహాత్ముడు మన కాంగ్రెస్ వాళ్ళకి చెప్పిందేమిటి? వీళ్ళు చేస్తున్నదేమిటి?

జః చాకబారు కత్తీ లేకుండామంచి సిమ్మెంటుతో కట్టమన్నాడు తనసమాధి. అదే చేస్తున్నారు వాళ్ళు. ఒకందుకు సంతోషించండి. అక్కడ పువ్వులమ్ముకునే వాళ్ళమీద టాక్సు వెయ్యడంలేదు!

ప్ర: వైస్ ఛాన్సలర్‌ను చంపేశారు బెంగాల్‌లో. యం. ఎల్. ఎ. ను చంపేశారు రాజస్థాన్‌లో. కమ్యూనిష్టు నాయకుణ్ని చంపేశారు కలకత్తాలో. మరో వెయ్యి హత్యలు జరిగాయి ఒక్క బెంగాల్ లోనే గత సంవత్సరం! దీని మీద మీ వ్యాఖ్య?

జః కొన్నాళ్లుపోతే జనాభా తగ్గడానికి నిరోధ్‌లు అక్కర్లేదు. యీ ఎలక్షన్స్‌తో చాలా కుళ్లు తగ్గచ్చు దేశంలో!

ప్ర: ఇందిర కాంగ్రెస్ కమ్యూనిష్టులతో పొత్తు చేసుకుంటే నిజలింగప్ప కాంగ్రెస్ స్వతంత్ర పార్టీతోటీ జనసంఘంతోటీ చేసుకుంది. ఎవరుగెలిస్తే మనకు కొంతవరకైనా మంచిది?

జః ఎవరు గెలిచినా సామాన్యుల బ్రతుకు యింతకంటె పెరిగేది లేదు. ఒకళ్ళని ఒకళ్ళు బ్లాక్ మైల్ చేసుకుంటున్నారు వాళ్ళు. అంతే!

ప్ర: రాజగోపాలాచారి డి. ఎం. కె. కు ఎదురు తిరగడానికి కారణం?

జః సగం చిక్కిపోయిన కామరాజ్‌ను చూసి జాలి!

ప్ర: ఏమైనా ముఖ్యమంత్రి కరుణానిధి హీరోలా మంచి యూత్‌ఫుల్‌గా వుంటారు. ఏమంటారు?

జః పదవిలో వున్నంత కాలం పాపం కామరాజు కూడా అలాగే వున్నారు!

ఆర్. కె. రావు, తిరుపతి

ప్ర: ఇంతకీ మీ మద్రాసులో ప్రొహిబిషన్ వున్నట్టా లేనట్టా?

జః డబ్బున్న వాళ్ళకి ప్రొహిబిషన్ లేదిక్కడ. లేని వాళ్ళకి వుంది. డబ్బు కట్టకుండా త్రాగితే పట్టుబడితే ఆ డబ్బు కోర్టులో కట్టక తప్పదు గనుక అందరూ ముందే కట్టేసి సంపాదించుకుంటున్నారు పర్మిట్లు!

ప్ర: నెహ్రూ బ్రతికివుండగా ఏడాదికొకసారి బెదరించేవారు రిజైన్ యిచ్చి తప్పుకుంటానని. అదే పద్ధతి ఇందిరాగాంధీ అనుసరించి వుంటే ఎలా వుండేది?

జః విజయలక్ష్మి పండిట్‌లాగే అడ్రస్ తెలియకుండా పోయివుండేది. నెహ్రూ సీక్రెట్‌గా తగు బలాన్ని సమకూర్చుకుని పైకి అలా అనేవాడు. పాపం ఈవిడకు బలం బయటా లేదు—లోపలా లేదు. కేవల "సోషలిజం" లెక్చర్లతో జనాన్ని నమ్మించి ముందుకు పోతోంది. ఇదే పెద్ద చిక్కవుతుంది ఎప్పుడో యీవిడకు!

ప్ర: మహారాజులభరణాల్నీ హక్కుల్నీ రద్దుచేయ్యడంలో ఆశయంలేదా? యింకా యీ దేశంలో రాజులూ సేవకులూ ఏమిటి?

జః నిజమే. ఒకడికి వుండి ఒకడికి లేకుండాపోతే అది సోషలిజం ఎలా అవుతుంది. రేపావిడ పదవిలోకి మళ్ళీవస్తే ప్రావిడెంట్ ఫండ్స్ కూడా రద్దుచేస్తే సంతోషిస్తాను నేను. అది నాకు లేనప్పుడు యింకొకళ్ళ కెందుకుండాలి!

ఎస్. ఆర్. అవధాని, తణుకు.

ప్ర: రాజశ్రీలో రానురాను మరీ పోంకాలు విజృంభిస్తున్నాయి. మతిపోయింది "ఎవరిని నమ్మాలి" చూస్తే. ఏమిటంటారు కారణం?

జః ఫ్రూట్ జ్యూస్! వయస్సుకు తగిన సంతృప్తి!

ప్ర: ఇప్పుడెన్నేళ్ళుంటాయి రాజశ్రీకి?

జః అదే అడగొద్దన్నాను ఆడదాన్ని గురించి. స్పీడూ బిగువు ముఖ్యంగాని వయస్సెప్పుడూ కౌంట్ కాదు!

ప్ర: యీఎన్నికల్లో మీరు పోటీచేస్తే బాగుంటుందంటాను. దేశానికి మీలాటివారి అవసరం ఎంతైనా వుంది?

జః నాలాటి వాళ్ళ అవసరం ఈ దేశానికింకో యాభై ఏళ్ళుపోతేగాని రాదు. సోషలిజం గురించీ డెమోక్రసీ గుంచీ నేను అబద్ధాలు ఆడలేను. నాకు ఓట్లు పడవు!

ప్ర: పాతికేళ్ళలో జపాన్ ఎంత అభివృద్ధి అయిందో మన సినిమాతారలు వెళ్ళి వచ్చి చెబితే తెలిసింది. పాతికేళ్ళ తర్వాత మనం మరీ దిగ జారిపోవడానికి కారణం?

జః నిజలింగప్పా కామరాజూ. అడుగడుగునా అడ్డుపడ్డారు ఇందిరాగాంధీకి! అదేగా ఆవిడ చెబుతున్నది!

ఎస్. ఆర్. స్వామి, రాజానగరం

ప్ర: బ్రహ్మచర్యానికీ వివాహ జీవితానికీ తేడా ఏమిటి?

జః ఏమీలేదు. బ్రహ్మచారి పర్సు మెరక వీధిలో పోతే పెళ్ళైనవాడి పర్సు యింట్లోనే ఖాళీ అవుతుంది. మొదటిదే కొంచెం మెరుగు. వెరైటీ వుంటుంది!

ప్ర: పద్దెనిమిదేళ్ళ పరిపాలనలో పండిట్ నెహ్రూ యీదేశానికి చేసిపోయిన మేలేమిటి?

జః ఇందిరాగాంధీని కనిపెంచి అందివ్వడం!

ప్ర: ఎన్. టి. ఆర్. యీ ఎన్నికల్లో యం. పి. గా పోటీ చేస్తారని విన్నాను. నిజమా?

జః నిజం అయితే సంతోషిస్తాను. రాజకీయ వాదులకంటె లక్షరెట్లు మెరుగు!

ప్ర: పదవిలోవుండి పవర్ వుపయోగించుకుంటూ ఎన్నికల్లో పోటీ చెయ్యడం నీతి విరుద్ధం కాదూ?

జః పదవి వదులుకుని పవరు లేకుండా పోటీ చెయ్యబోతే చాలా మందికి ఓట్లు కావు గదా "సీట్లు" కూడా దక్కవు! మనకు జాలి జాస్తీ. సెంటిమెంట్సువున్న వాళ్ళం కదూ!

ఎస్. ఎస్. ఎన్. మూర్తి, నర్సాపురం.

ప్ర: తెలుగు వాళ్ళకి పనికిరాని రేఖ (పుష్పవల్లి కూతురు) హిందీలో ప్రముఖ తార అయిపోయింది. ఏమంటారు కారణం?

జః నూతన్‌ని తెలుగులోకి తెస్తే భావనారాయణగారు కామెడీ వేషం కూడా యివ్వరు. మన వాళ్ళకి లోపలి సరుకూ హిందీ వాళ్ళకి బయట సరుకూ అవసరం. హిందీ వాళ్లకి హుషారూ చలాకీతనం ముఖ్యం. మనవాళ్ళకి దిబ్బరొట్టెల్లా కూర్చోపెట్టిన చోటు కూర్చునీ పడుకోబెట్టిన చోట పడుకునీ వుండిపోవాలి!

ప్ర: ముద్దులకు నగ్నంగా రొమేన్స్‌లకు ఒప్పుకోవడమే అక్కడ ఆవిడ సక్సెస్‌కు కారణం అంటాడు ఒక మిత్రుడు. అంతేనంటారా?

జః కావాలంటే అవి యిక్కడ మాత్రం చెయ్యనందా ఆమె! మనవాళ్లకు "శీలం" గురించి భయం ఎక్కువ. పోగొట్టుకోకుండా వుండడం తక్కువ. అంతే.

ప్ర: చాలామంది నటీనటులు దేశంలోకి వస్తే అడుగడుగునా నవ్వుతూ కనిపిస్తారు. మేము మద్రాసు వచ్చిచూస్తే ప్రతి ఒక్కరూ సీరియస్‌గానే కనుపిస్తారు. కారణం?

జః దేశంలోకి వచ్చినప్పుడు నిక్షేపంలా రోజుకి నాలుగుడిన్నర్లు తింటారు. కడుపునిండా కమ్మగా నవ్వుతారు. కడుపు కట్టుకునైనా కూడ బెట్టుకుంటారు తప్పితే తిండికూడా శుభ్రంగా తినరిక్కడ చాలామంది! నవ్వెలా వస్తుంది! వున్నదేదో ఎప్పుడో ఏ యిన్‌కమ్‌టాక్సు వాళ్లో పట్టుకుపోతే-ఆ తర్వాత వస్తుంది కొంత నవ్వు!


ప్ర: నాయకులు ఎన్నికలప్పుడు కనుపిస్తారు. బ్రతిమాలతారు. తర్వాత మళ్ళీ ముఖంకూడా చూపించరు. ఇంత మోసగాళ్లు మరే వ్యాపారంలోనూ వుండరు. ఏమంటారు?

జః ఒప్పుకోను. మీరు ఓటువేశారు. వాళ్ళిస్తామన్న ఐదో పదో యిచ్చేశారు. ఇంకేముంది వాళ్ళతో మీకు (ప్రజలకే అనుకోండి) పని? అది మోసం ఎలా అవుతుంది!

భాస్కర్, రాజమండ్రి

ప్ర: నాకు సినిమాల్లో పాటలు వ్రాయాలని వుంది. కాని కవిత్వం రాదు. ఎలా నేర్చుకోవాలి?

జః అందులో యింజనీరింగ్ ఏమీ



"ఎప్పుడూ పాతరాగమేనా—వెధవరాగమూ నువ్వూను! రాగం మార్చు. తెలుగు సినిమా ప్రొడ్యూసర్లా తయారైనావు. బోర్ కొత్తిపోతోంది..."



"నీకెన్నిసార్లు చెప్పాను రావ్ అంటే ఏరావో తెలుసుకుని చెప్పమని? నిర్మాత రావా? డైరెక్టరు రావా? ఫైనాన్షియర్ రావా? హీరో రావా? ఫైనాన్షియర్ రావైతే బాటిల్ కూడా తెస్తానన్నాడు. లోపలికి పంపించు. ఇంకే రావ్ లయినాసరే లేరు తిరుపతి ఔట్‌డోర్‌కి వెళ్ళిపోయారు అని చెప్పు...హీరోరావ్ వస్తే రేపు కలుసుకుందాం అన్నానని చెప్పు..."

లేదు. మీరు అడిగిన ప్రశ్నే నాలుగు ముక్కలుచేసి ఒకదాని క్రింద ఒకటి పేర్చండి. నలుగుర్ని కూడా వేసుకుని చప్పట్లు కొట్టించుకోండి. మర్నాటికి మీరో మహాకవి!

ప్ర: గజ్జల్లో గుజగుజ
చంకల్లో చిమ చిమ
ముక్కుల్లో భుగ భుగ
చెంపల్లో నిగ నిగ....

ఇది విరహానికి సంబంధించిన ప్రణయ గీతం. ఛందస్సు తెలియదు. మీ ప్రోత్సాహం లభిస్తే నేర్చుకోవాలని వుంది?

జ: ఏమీ నేర్చుకో నక్కర్లేదు. భేషుగ్గావుంది. ఇందులో ఛందస్సువుందా అని ఎవర్ని ఎవరడుగుతున్నారు గనుక! కావలసిందల్లా నలుగురు ఫ్రెండ్స్! అంతే!

కోటేశ్వర్రావు, మద్రాసు.

ప్ర: మాయింటి ప్రక్క ఒక అమ్మాయి సినిమాల్లో జ్యోతి లక్ష్మిలాగ డ్రస్‌చేసుకుని సిగ్గైనా లేకుండా తిరుగుతోంది వీధిలో. ఎక్కడ ముగుస్తుందంటారు ఆమె బ్రతుకు?

జ: డ్రస్‌కు సరిపడా ఒళ్ళుకూడా వుంటే ఫరవాలేదు. ఓషియానిక్‌లో బ్రతుకుతుంది. టాజ్ హోటలు కొంటానంటుంది. వందమంది యం. ఎ. లు ఆవిడ క్రింద గుమాస్తాలౌతారు. మీరే పిలుస్తారు "అమ్మా" అని!

ప్ర: ఆ అమ్మాయికి మంచి ముఖం కూడా వుంది. సినిమాల్లో ప్రయత్నిస్తే పైకి రావచ్చు అని నా నమ్మకం. కాని తప్పుదార్లోపడి ఎటూ కాకుండా పోతుందేమో అని నా భయం. మీ సలహా?

జ: ఎవరికి? మీకా ఆమెకా! పొరపాటున సినిమాల్లో చేరతానన్నా ఒద్దని చెప్పండి. ఎంత సంపాదించినా యిక్కడ టాక్సుల వాళ్ళ గొడవ వుంటుంది. ఆ అమ్మాయి దారికి ఆ అమ్మాయిని ఒదిలేస్తేనే బాగుంటుంది. మీరు యిలాటి ఆలోచన్లతో కలిగించుకుంటేనే పాడౌతుంది!

ఎస్. నారాయణమూర్తి, తిరుపతి

ప్ర: చనిపోయిన సుభాస్‌చంద్రబోస్‌ను గురించి యింకా ఎందుకండీ ఈ ఎంక్వైరీలన్నీ?

జ: ఎలా చనిపోయాడన్న సంగతి తేలడానికి! బోసు రష్యా బోర్డర్స్‌లో ప్రవేశించగానే రష్యాను నిందిస్తూ నెహ్రూ బ్రిటిష్ ప్రధాని అట్లీని రెచ్చగొడుతూ ఒక లేఖ వ్రాసినట్టూ అది తనే టైపు చేసినట్టూ మొన్న ఒక విట్నెస్ చెప్పాడు కమీషన్ ముందు. తమాషాగా లేదూ వింటుంటే. చూద్దాం-యింకా ఎన్నెన్ని కొత్త సంగతులు బయట కొస్తాయో!

ప్ర: విజయలలితా జ్యోతిలక్ష్మి యిక ముందు సెక్సు వేషాలు వెయ్యకపోతే సెక్సుమీద బ్రతికే మన నిర్మాతలకు గతి?

జ: గాలిస్తారు. మరి నాలుగు జతల మంచి తొడలు దొరక్కపోవు. భారత నారీలోకం పొంగే కండలకు గొడ్డుపోయిందా!

ప్ర: మీరు తొడల్నిగురించి తెగ రాస్తుంటే పరిశ్రమలో ఎవరూ మిమ్మల్ని విమర్శించడంలేదా?

జ: ఇద్దరే విమర్శించారు యింతవరకూ. ఒకరు అన్నపూర్ణా మధుసూదనరావుగారు. ఈయన తొడలమీద ఆధారపడ్డ నిర్మాత కాదు గనుక అలాటివి చదివినప్పుడు బాధపడ్డంలో అర్థం ఉంది. రెండో ఆయన శ్రీ భావనారాయణ. వ్యక్తిగతంగా ఆయన సంస్కారి. కాని "చూపిస్తే చూపిస్తాం" నువ్వు రాసినీ కలానికున్న వేల్యూ పోగొట్టుకోవద్దు అన్నారు!

ప్ర: మీరు తెలుగుచిత్రాల తీరు గురించీ తారల తొడలగురించీ యింత వ్రాస్తున్నా యింకా సిగ్గు కలగడంలేదా అలాటి నిర్మాతలకు?

జ: సిగ్గెందుకు! అది వ్యాపారం. వ్యాపారంలో దేశం గురించీ నీతి గురించీ ఆలోచించడం దేనికి! ఏ వ్యాపారం చేసుకుందుకైనా భారత పౌరుడికి కాన్‌స్టిట్యూషన్‌లో రైటుంది!

బి. ఎన్. సత్యం, గాడాల

ప్ర: మీ పెన్ను చాలా పసందైనది. ఖరీదెంత?

జ: అభినందనలు నాక్కాదు. పావు కౌరు జానక్కి చెప్పండి. యిది ఆవిడది!

ప్ర: హైదరాబాద్ మద్రాసు వంటి సినిమా కేంద్రం కాదనీ కాబోదనీ విమర్శించారు మీరు ఒకప్పుడు. ఇప్పుడేమంటారు?

జ: ఒకప్పుడైనా యిప్పుడైనా ఎప్పుడైనా కాగడా వాక్కు వేదవాక్కు! హైద్రాబాద్‌లో ప్రభుత్వం ప్రస్తుతం సబ్సిడీలు కూడా మానేసిందట. మూడేళ్ళుగా యివ్వనే లేదు. ఒక్క నాగేశ్వర్రావు రైట్ ఎబౌటర్న్ అని మద్రాసుకు వచ్చేస్తే యిక అక్కడేమీ వుండదు. స్టూడియోలు గొడౌన్స్ అవుతాయి!

ప్ర: మొత్తంమీద 1970 లో నాగేశ్వర్రావు రామారావును డామినేట్ చేశారు అంటాను చిత్రాల విజయాల్లో. ఏమంటారు?

జ: ఈ సంవత్సరం రామారావు చెయ్యొచ్చు! ఏం చెప్పగలం ప్రజల టేస్టు? చిట్టి చెల్లెలు కంటె ఇద్దరమ్మాయిలు గొప్పదనా 20 అతుకులు కలక్టు చెయ్యడం?

సి. డి. రావు, తాటిపాక

ప్ర: విజయలలిత ఎంత పుచ్చుకుంటోంది?

జ: ఆ వివరాలు అడగవలసిన అగత్యం నాకెప్పుడూ ఏర్పడలేదు. వాళ్ళక్క చెప్పనూలేదు!

ప్ర: చాలామంది తారలకంటె మంచి పెర్సనాలిటీ గ్రేసూ జమునకే వున్నాయి. కాని ప్రదర్శించదు అన్నారు మీరు గత సంచికలో. మీ కెలా తెలుసు?

జ: స్త్రీత్వం దాస్తే దాగేదికాదు-అసలంటూ ఉంటే. అదిలేని వాళ్ళు పదిసార్లు కలుసుకోవడంలో ఒకసారైనా బైట పడిపోతూనే ఉంటారు. ఉన్నవాళ్ళకే దాచుకోవాలన్న తపనా సిగ్గూ ఉంటాయి సహజంగా-సైకలాజికల్ గా.

ప్ర: గీతాంజలి అడ్రస్ మారిందన్నారు. ఎక్కడికి?

జ: అదే తెలియడం లేదు!

ప్ర: పద్మనాభం చిత్రంలో గీతాంజలి కథానాయికిగా పనికి రాలేదా? "ఇల్లాలు"లో అమోఘంగా నటించలేదా?

జ: నటించింది. నిజమే. కాని ఆ తర్వాత? పరుగెత్తి పాలు త్రాగుదామనుకున్న వాళ్ళేవరు ఏనాడూ ఈ పరిశ్రమలా కథా నాయకిలు కాలేదు. కాలు జారిందా కామెడీ వేషాల్లోనే తెల్లారుతుంది బ్రతుకు! అయిదేళ్ళ క్రితం హెచ్చరించానామెను "అమ్మా సంపాదించింది సంపాదించావు యికనైనా స్థానం సాధించుకో"మని. వింటేనా!

డి. సత్యవతి, వేల్పూరు

ప్ర: కె. ఆర్. విజయ జమున వాణిశ్రీ వగైరా మహామహా నటీమణు లెందరో కథా నాయికలుగా వెలుగుతుండగానే నటనలో అంతటి స్థానాన్ని ఏనాడూ చూరగొనని కాంచనకు అందరికంటె ఎక్కువ చిత్రాలు వుండడానికి కారణం? అందునా ముఖ్యంగా నాగేశ్వర్రావుతో?

జ: కలుపుగోలుతనం చదువూ సంస్కారం రంగూ రామణీయకత కళ్లూ కాంతీ ఎత్తూపొత్తూ తొడలూ తరితీపులూ యిన్ని వున్న తారలు అరుదు కదా. నాగేశ్వర్రావు రసహృదయుడు. రెండేళ్ళకో తార వెలిగిపోతుంది!



"మిష్టర్ రావ్! యీ పిక్చర్లో నువ్వు తండ్రివితప్ప హీరోవికావు. కథ చెప్పానుగదయ్యా నీకు? క్షణానికోసారి మరిచిపోతే ఎలా? ఒదులు ఆ అమ్మాయిని. యీ కథలో ఆమె నీ కూతురు...!"



''నాన్న నిద్రపోతున్నారు. సేఫ్‌లో డబ్బంతా కూడా తెచ్చేశాను. యింకేం తేవాలి?''

''ఇంకేం వద్దు. నాన్న నిద్రపోతున్నాడుగా. కంగార్లేదు. కొంచెం సేపు అలాగే వుండు. నీ సాహసం అదీ నన్ను ముగ్ధుణ్ణి చేస్తున్నాయి. అప్పుడే దిగిరాకు...''

ప్ర: ఎస్. వి. రంగారావు వరుసగా క్రైమ్ చిత్రాల్లో వేసేస్తున్నారు వేషాలు. బస్తీ కిలాడిలుతో బోరు ప్రారంభం అయింది. క్రమంగా ఆయనపేరు దెబ్బ తినవచ్చు వెరైటీ లేకపోతే. ఏమంటారు?

జః బస్తీ కిలాడీలు ఫెయిల్యూర్‌కు ఆయన కారణం కాదు. ఇంకా బోలెడు షూటింగ్ వుందనుకుంటున్నాడాయన! ఆ పరిస్థితిలో ఆయనకు తెలియకుండానే రిలీజై పోయిందట. ఒక నటుడన్నాడు- ''సగం చిత్రం మూడు నెలలు షూటింగ్ జరిపారు. మిగతా సగం పదిరోజుల్లో ముగించి పారేశారు'' అని! తొందరగా చిత్రాన్ని పూర్తిచేసి బైట పారెయ్యాలి అన్న తపన నిర్మాతల్ని కొంత దెబ్బ తీసింది.

ప్ర: సుకన్య ఏం చేస్తున్నట్టు? ఇంక సినిమాల్లో నటించదా?

జః ''పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం సంధింకండి—గుడ్ బై-'' అందొకరోజున. అంతే—ఆ తర్వాత నేను చూడలేదు! కీర్తి జాడ్యంకంటె ఆత్మగౌరవం ముఖ్యం అనుకుంది. ధన్యురాలు!

ఇమందిహరనాథ్, హైదరాబాద్.

ప్ర: మీకు సుశీలంటే యిష్టమా? ఎల్. ఆర్. యీశ్వరి అంటే యిష్టమా? ఎందువల్ల?

జః ఇన్‌స్పిరేషన్ ఎక్కువగా వుంటే ఎల్. ఆర్. ఈశ్వరీ తక్కువగా వుంటే సుశీలా యిష్టం నాకు. ఇంపీరియల్‌లో సన్నగా సాఫీగా వుండే డన్‌లపిల్లో పరుపులా హాయిగా శ్రావ్యంగా సుఖంగా వుంటుంది సుశీల గాత్రం. ఇంక ఈశ్వరి అంటారా—కోటిపల్లి గోదావరే! ఎగరేసి వూగిస్తుంది!

టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, కారుమంచి.

ప్ర: బాలసుబ్రహ్మణ్యం వచ్చిన తర్వాత సినిమా పాటలు చెడిపోయాయంటాను. ఏమంటారు?

జః ఆయనొచ్చిన తర్వాత చెడిపోలేదు. ఆయనొచ్చేటప్పటికే చెడిపోయాయి...

ప్ర: ఎల్. ఆర్. యీశ్వరి అంటే క్లాస్ ఫామ్లీస్‌కు (చదువుకున్న వాళ్ళకు) నచ్చదు. ఏమంటారు?

జః నేరోఫాంట్స్ వేసుకుంటున్నది మాస్.ఫామ్లీసా? ఏ ఉత్పన్నపు బుద్ధులు పుట్టినా క్లాస్‌లోంచే పుడతాయి. చంక జాకెట్లూ తొడల బరువులు కనుపించే పరికిణీలూ పూపుడు సంగీతం వీట్లన్నిటికీ క్లాసే కారణం అంటే కాదనలేని రీజనుందా మీ దగ్గిర?

ప్ర: ఘంటసాల పాడివుంటే ''మారిన మనిషి'' 50 రోజులైనా ఆడివుండేది....?

జః అదే నిజమైతే తోట సుబ్బారావు మళ్ళీ చిన్న ప్రొడ్యూసర్స్ లిష్టులో ఎందుకు చేరిపోతాడు!

ప్ర: ''చలిచలిగా వుందటే చక్కని దాన, వెచ్చదనం నేనిస్తానే మోజుంటే ముందుకురావే....'' ఇలా గూఢార్థాలతో వుంటాయి జగపతీవారి పాటలన్నీ. ఇందుకు కారణం నిర్మాతలా రచయితలా?

జః నిర్మాతల వ్యాపార దృష్టి, రచయితల తీరని వాంఛా-రెండూ కనబడుతూ వుంటాయి!

ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, తెనాలి.

ప్ర: ''....ఏదైనా వ్రాసి పంపిస్తే తగినవనితోస్తే ప్రచురిస్తాం'' అన్నారు లోగడ మీరు. పనికొచ్చే మేటరు పంపుతున్నాను. ప్రచురిస్తారా?

జః ఏది! ''కోడలు దిద్దిన కాపురం'' చిత్రాన్ని సమర్థిస్తూ చర్చావేదిక పెంచే చెత్తనా మీరు పంపేది? గతాన్ని ఒదిలేసి కొత్త సంగతులు వ్రాయండి స్వామీ!

వై. వెంకటేశ్వర్రావు, విజయవాడ.

ప్ర: నిజం చెప్పండి ఎన్. టి. రామారావుమీద మీ అభిప్రాయం వినాలనివుంది?

జః ఏం? నేనీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు సుఖంగా వుండడం మీ కిష్టం లేదా?

ప్ర: ....అలాగే నాగేశ్వర్రావు మీకెంత ఆప్తుడైనా- నిజంచెప్పండి- మీరు చెబుతున్నంత మంచివాడా?

జః ఆయన రెండు లక్షలకు పెరిగిన తర్వాత నేను కలవలేదు. కలుస్తాను. మార్పేమైనా వుంటే విన్నవించుకుంటాను!

దాసరి ధర్మారావు, విజయవాడ.

ప్ర: 25-11-70 న నేను మీకు కృష్ణ (హీరో) గురించి ఒక లేఖ వ్రాశాను. కాని మీ నుంచి రిప్లైయ్‌లేదు. కారణం?

జః చాలామంది కృష్ణగురించి నాకే వ్రాస్తున్నారు. ఆయనకు గ్రీటింగ్ కార్డులు కూడా నా అడ్రస్‌కే పోస్టు చేస్తున్నారు. నేను పోస్టుమేన్ ఉద్యోగం చెయ్యడం లేదు స్వామీ డెలివర్ చెయ్యడానికి! కృష్ణ అంటే—కలుసుకున్నా కలుసుకోకపోయినా నాకొక ఎఫెక్షన్ తప్పితే—''పిచ్చి'' లేదు. నమ్మండి?

ప్ర: ఒక నిర్మాత ఒక స్టుడియోకి యివ్వవలసిన డబ్బు యిచ్చి సెట్ వేసుకున్నాడట. తీరా షూట్ చేసుకుందుకు వెడితే వీల్లేదు అన్నారట స్టుడియో వాళ్ళు. షూటింగ్ ఆగిపోయిందట. ఆంధ్ర సచిత్ర వార పత్రికలో వ్రాశారు నిజమేనా?

జః ఒక చిత్రం ఔట్‌డోర్ షూటింగుకు నిర్మాతలతోనూ ఆర్టిస్టులతోనూ కలసి తనూ ఒగనికల్ వెళ్ళినట్టు వ్రాసుకున్నాడా విలేఖరి అదే పత్రికలో. అది నిజమైతే యిదీ నిజమే! అది నిజమా అన్నది తేల్చుకోండి ముందు!!

యాలాల కాశీనాథ్, భోనగిరి.

ప్ర: మీరు మేము వ్రాసే ప్రశ్నలన్నిటికీ జవాబిస్తారా?

జః వేలాది సోదర పాఠకులకు నా జవాబులో ''రంజు'' కనుపించేలా మీరు వెయ్యగలిగితే!

ప్ర: నాకు సినిమాల్లో నటించాలన్న ఆశ మరింత మరింత ఎక్కువై పోతున్నది. ఏం చెయ్యను?

జః నాకూ ఎక్కువై పోతోంది రాను పచ్చని పల్చని బలమైన కొంచన తొడల్ని పదేపదే చూడాలని! ఏం చేస్తాం—యిప్పట్లో తీరేలా లేవు మన కోరికలు. మీరు నాటకాలు వేసుకోండి నేను మంజులనే మంచి చేసుకుంటాను మరి కొన్నాళ్ళు!

ప్ర: అన్ని భాషల చిత్రాలూ చూశాను దాదాపు. కాని సంస్కృతంలో ఒక చిత్రం చూడాలని వుంది. తీరుతుందా యీ కోరిక?

జః తెలుగులో జ్యోతిలక్ష్మి విజయలలిత లగంతులూ పాటలూ సంస్కృతం కావూ! తెలుగైతే సెన్సారువాళ్ళు కట్ చెయ్యరూ? మీ సరదా తీరాలంటే మరోసారీ మరోసారీ అవే చూడండి! పచ్చి సంస్కృతం కనిపిస్తుంది వాటిల్లో.

ఎస్. ఎన్. మూర్తి, అమలాపురం.

ప్ర: పద్మిని భర్తతో అమెరికా వెళ్ళిపోయిందనీ యింక రాక పోవచ్చనీ ఒక పత్రిక వ్రాసింది. ఆమె సినిమాలనుంచి విరమించినట్టేనా?


జః చస్తే నమ్మను. అక్కడ పరిస్థితులు అనుకూలిస్తే ఆ చిత్రాల్లో నటిస్తుంది. అనుకూలించకపోతే తిరిగి వచ్చి ఇక్కడే నటిస్తుంది. తారగా వెలిగిన వాళ్లూ సాని వాడకు మళ్లినవాళ్ళూ బ్రతికుండగా ఆ వృత్తి ఒడిలిపెట్టలేరు—బొత్తిగా ఒడిలిపోతే తప్ప!

ప్ర: ప్రతి తారా చివరికి డబ్బున్న వాణ్ణే చేసుకుంటోందిగాని డబ్బు లేకపోయినా ఫలానా తార ఫలానా వాణ్ణి చేసుకుంది అన్న మంచి వార్త వినబట్టంలేదు. అసలు తారలు ప్రేమించరా?


జః సినిమాల్లో చేరక ముందు చాలామంది ప్రేమించే వుంటారు. చేరాక ప్రేమకు విలువ లేదన్నది గుర్తిస్తారు! తన దగ్గర డబ్బుంటే ప్రేమించే వాళ్లు ఎప్పుడూ వుంటారు. వీలైతే తనూ ప్రేమిస్తుంది. ప్రేమకీ పెళ్ళికీ సంబంధం లేదు. డబ్బుంటేనే ప్రేమలు తీరడం జరుగుతుంది. అది నగ్న సత్యం!

వి. ఎస్. నారాయణ, విశాఖ.

ప్ర: ....ఛీ! ఛీ!!....కలక్షన్స్ లేకపోయినా ప్రిస్టేజి కోసం చిత్రాల్ని వంద రోజులూ రెండొందల రోజులూ లాగించే నటులున్నంతవరకూ పరిశ్రమ అడుక్కుతినే రోజులు దగ్గర కొస్తున్నట్టు కాదూ?



''డాక్టరుగారూ! అందులో యిసుక కనుపిస్తోందనేనా మీ కంగారు? అదేం ఫరవాలేదు. అలవాటే మాకు. నిన్న హాస్పిటల్ సెలవుకదూ? మీ నర్సుకూడా వచ్చింది నాతో బీచ్‌కి!...తక్కిన దోషాలేమైనా వుంటే చెప్పండి...''



"యీసారికూడా నాకే ఓటెయ్యండి. హామీ యిస్తున్నాను—యింకే గుడిసెల్లో మీరు వుండరు. ఇలా అర్ధాకలితో బ్రతకరు. మరోసారి మాకు ఓటేసి అవకాశం యిస్తే అయిదేళ్ళలో దేశానికసలు పిల్లల పీడకూడా వుండదు. నిరోధ్ ఆహారపదార్థాల్లో కలిపేసే ఏర్పాట్లు చేస్తాం. రీసెర్చి సాగుతోంది..."

జః ఏం? మీ పిక్చరు రిలీజ్ చెయ్యడానికి థియేటరు దొరకడంలేదా? కందకు లేని దురద కత్తిపీట కెందుకండి! ఎప్పుడీ పరిశ్రమ ఆత్మగౌరవంతో డిసిప్లిన్ కోసం ఏడిచి చచ్చింది గనుక?

కె. వి. రావ్, జైపూర్.

ప్ర: శర్మగారూ! మీ అభిమాన సంఘాన్ని పెట్టాలనుకుంటున్నాం. అందుకు మీ సలహా?

జః పెట్టండి. బాగా సభ్యుల్ని చేర్చండి. చేర్చి తలో చందా అందేలా చూడండి. కాని యిక్కణ్ణుంచి మన చెక్కులు మాత్రం అందవు. ఆ ఓపిక లేదు. మన్నించండి!

ప్ర: మీకు సినిమా కవిగా ఛాన్సువస్తే మీ పాఠకుల్ని మరచి పోతారా?

జః మనకి బుర్రున్నంతవరకూ మన దగ్గర కెవరూ ఛాన్సు లిస్తామని రారు. అందుచేత ఆ అధైర్యం పెట్టుకోకండి! సినిమా కవి కావాలంటే ఫస్టు క్వాలిఫికేషన్ గంట కో డైలాగు రాయడం—ఆ డైలాగుకి రెండు పాకెట్ల సిగరెట్లు కాల్చడం! అది మనవల్ల కాదు. ఒక్క సిగరెట్టు కాలేలోగా మనం పది అరటావులు లాగేస్తాం!


ప్ర: మద్రాసు వస్తాం. మాతో మాట్లాడతారా?

జః గేటు దగ్గర కాపలా కాయక్కర్లేదు. సరాసరి మేడమీద కొచ్చెయ్యండి. నిద్రపోతుంటే లేపెయ్యండి. తినేది మీ పావలా. మిమ్మల్ని నిర్లక్ష్యం చెయ్యడానికి నేను తారను కాదు- దేవుణ్ణి కాదు!!

వి. ఆర్. శేఖర్, చేబ్రోలు

ప్ర: కొన్ని సంచికలుగా మీరు నన్ను మరచిపోయారు. నా ఆర్టికిల్సే వెయ్యడం లేదు. రచనలు వేడి వేడిగా వుండాలా?

జః వేడి వేడిగానే కాదు. కొత్త కొత్తగా కూడా వుండాలి. నేను రాసినవే అటుతిప్పి యిటుతిప్పి మీరు రాస్తే ఎలా? ప్రజలకి కోపం వస్తోంది.



"పధ్నాలుగేళ్ళుగా యీ పోలీసు ఉద్యోగం చేస్తున్నాను. ఏం లాభం? ఏరోజు కారోజు ఏ సైకిలు కేసో దొరికితేతప్ప కాఫీకి గతిలేదు. హఠాత్తుగా పేవ్‌మెంటుమీద చచ్చిన యీ ముష్టివెధవ ఎనిమిదివేల ఆరువందల యాభై రెండు రూపాయలు దాచుకోగలిగాడు. పైగా స్టేట్ బేంక్‌లో వీడికో ఎకౌంటు!! ఏం లోకంరా బాబూ!"

దారి మార్చండి. యిదే జవాబు—శ్రీ చందు సాంబసదాశివరావుగారి కూడా వర్తిస్తుంది!

ప్ర: తారల తొడలపోటీ ప్రవేశపెట్టి మిమ్మల్ని జడ్జిగా నిర్ణయిస్తే ఏ తొడలకు బహుమతి యిప్పిస్తారు? జ్యోతిలక్ష్మి తొడలకా—విజయలలిత తొడలకా—కాంచన తొడలకా—లేక మీ పాత బంగారం భానుమతి తొడలకా....?

జః ఆగండి! ... కొత్త రకం తొడలొచ్చాయి యిప్పుడు. సలీమాను చూస్తుంటే "తొడ పల్చన" శాస్త్రంలో ఏదో విశేషం వున్నట్టే కనిపిస్తోంది. లావు బరువు మాత్రమే ఆకర్షణ కాదు-యింకో రకం ఆకర్షణ కూడా వుంటుందన్నది తేలుతోందిప్పుడు రీసెర్చిలో!

ప్ర: కృష్ణతో ఆ చిత్రం షూటింగుకు థార్ ఎడారికి మీరూ వెడుతున్నారా?

జః చెప్పలేను. అగ్నిపరీక్షకు తీసుకువెళ్ళి బెజవాడ ప్లాట్‌ఫారంమీద ఒదిలేశాడు. ఇప్పుడు తీసుకువెళ్లి థార్ డెజర్టులో ఒదిలేస్తే...!

రామకృష్ణ, గుంటూరు

ప్ర: నా వయస్సు 18. 4 సం॥నుంచీ కాగడా చదువుతున్నాను....?

జః అక్కినేని ఏనాడూ ఎవరితోనూ పోట్లాడడం నే నెరగను. అక్కినేనికి సంబంధించినంతవరకూ అది సర్వాబద్ధం!


సుంకరరామారావు. ఎలమంచిలి.

ప్ర: "మేరేనామ్ జోకర్" లో మీ ఫేవరిట్ పద్మిని సోయగాలుబహిరంగంగా చూపించాడు రాజ్‌కపూర్. తెలుగు వాళ్లెవరూ అంత అందంగా చూపించ లేరు. కారణం?

జః అందాల్ని దిద్దడానికి ఆరేళ్లయినా ఓపిగ్గా వుండగలడు రాజకపూర్. మన వాళ్ళకి కంగారెక్కువ. అయిదు నిమిషాలు తిరక్కుండా అయిదువందల ఖరీదు చీర ఖరాబు చేసేస్తారు. యింకేంవుంటుంది స్వారస్యం! మనవాళ్లకే అంత "దమ్ము" వుంటే ఆవిడ రాజ్ కపూర్ దాకా ఎందుకు పోతుంది. ఆ కీర్తి అతనికే ఎందుకు దక్కుతుంది?

ప్ర: శర్మగారూ? అయిదువేలు పంపుతారా? మీకూ ఒక అభిమాన సంఘం పెడతాము?

జః అయిదువేలే నా దగ్గరుంటే ఐదు వందలమంది అప్సరసలు యిక్కడే అభిమానసంఘం పెడతారునాకు! మీదాకా ఎందుకు—కోలాటం మన కసహ్యం!



"యీ తగులడేది స్వతంత్ర పార్టీ వాళ్ళ బస్సు. అక్కడ ఆరిపోతున్నది జనసంఘంవాళ్ళ ఆఫీసు. పత్రికల్లో యిప్పటికి 150 ప్రతిపక్షనాయకులు గాంధీజీలో ఐక్యమైపోయారని చదివేవుంటారు. ఎన్నికల్లో మనం గెలవడానికి యింకే ఆటంకాలూ వుండవు. మన సోషలిజానికి యింక అవరోధాలుండవు...కొత్త కాంగ్రెస్‌కీ జై...!'

జః కరక్ట్ ఏజ్! నా రీడర్స్ అందరూ అక్కడ ప్రారంభించినవాళ్లే. పదిహేను రోజులకో కొత్త సంగతి నేర్చుకుంటారు-కనీసం 50 ఏళ్ళ యౌవనానికి గ్యారంటీ!

టి. హరిప్రసాదరావు, విజయవాడ.

ప్ర: కాగడా తారలందరు చదువుతారా?

జః వాళ్లకి మాత్రం సరదాలూ కోరికలూ వుండవనుకున్నారా? చాలామందికి మన కాగడా ఒక ఇన్‌స్పిరేషన్ అంటే నమ్మండి!

కె. శశికుమార్, విజయవాడ

ప్ర: బేబీ శ్రీదేవి (అగ్ని పరీక్ష) గురించి మీ అభిప్రాయం?

జః బేబీల గురించీ బిస్కట్ల గురించీ మనకి సరదా లేదు. "పెద్ద" సంగతులు అడగండి!

సి. హెచ్. రామ్‌కుమార్, విజయవాడ

ప్ర: అక్కాచెల్లెలు సెట్‌లో విజయనిర్మల కారణంగా అక్కినేని కృష్ణ పోట్లాడుకున్నారనీ అందుచేత ఆయనతో ఆ యిద్దరి కాంబినేషను ఎప్పటికీ వుండదనీ ఒక పుకారు. నిజమేనా?

ప్ర: కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఏమిటి?

జః అణాలు మార్చి పైసలు చేశాం. మైళ్ళు మార్చి కిలోమీటర్లు చేశాం. పాతికేళ్ళలో యింత అభివృద్ధికి వచ్చాం. యింకా ఏం కావాలి!

వి. సాయికుమార్, నౌపడా.

ప్ర: రాను రాను మీరు మరీ "కృష్ణ!" భక్తులై పోతున్నారు?

జః ఆ పేరంటే నా కిష్టం. అదేదో జన్మాంతరబంధం. కాదంటే - లెక్కేసుకోండి కృష్ణకుమారి దగ్గర్నుంచీ!

ప్ర: విజయలలిత నిషా కళ్ళ ముందు కాంచన తొడల బిగువేపాటిది? అంత ప్రశంసిస్తారు?

జః కళ్ళొక్కటే కాదుగా బ్రదర్-కావలసింది!

ప్ర: అంజలి బుగ్గల్లో లావణ్యం నునుపూ నేటి మన కొత్త మరల కెవరికున్నాయి గనుక?

జః గట్టిగా అనకండి, తిడుతున్నానుకుంటుంది ఆవిడ. అసలే మనమీద మహా అనుమానం! మీ భావాలే నాకూ



ఆ కళ్ళూ పల్చని ఆ చెంపలూ సన్నని పైపెదవీ తగు పొడగరితనం బహు ప్రమాదకరాలు. ఎంతటి హీరో అయినా సరే యిలాటి చోట ఒక్కసారి పడితే మరి లేవడు. సలీమా కళ్ళల్లో ఎవడో వున్నాడనే అనిపిస్తోంది చూస్తుంటే. ఎవరో పాపం...! "పట్టినదల్లా బంగారం"లో సాన బట్టారీ కత్తిని శ్రీ తోట సుబ్బారావు.

వున్నాయి. కాని ఏం చెయ్యను! నాలోనే చంపుకుంటున్నాను!

ప్ర: చూడదగ్గ ఒంపుసొంపులు కె. ఆర్. విజయవి. ఏమంటారు?

జ: మీకంటికి అంతా అందగత్తెల్లాగే కనుపిస్తారనిపిస్తోంది చూడగా చూడగా! విజయలాటి వాళ్ళు చాలా మంది వున్నారు. ఎందరోన్ని ఎరుగుదుము!

ప్ర: తారకీ వేశ్యకీ యిల్లాలికీ తేడా?

జ: తార విస్కీబాటిల్. నిండుగా పిటపిటలాడుతూ గాంధీగారి తలచుట్టూ కాంతిలా - తేజస్సు బుసబుసలాడుతూ ఎక్కడ తలపెట్టినా బాధ కలిగించని సువాసనలతో గుమ్మగా వుంటుంది. వేశ్య అలా కాదు. తొందరగా బాత్ రూముకి దారి చూపిస్తుంది. కాదంటే డాక్టరాఫీసుకి! ఇంక యిల్లాలు అంటారా? తప్పదు - ఆ మంచం అవిడా కూడా అలా వుండేవే! గతిలేనమ్మకు గంజేపానకం అన్నట్టు!

ఎస్. యీరన్న, ఆదోని.

ప్ర: కాగడాగారూ! మీరు చెడిపోతున్నారు....?

జ: సర్కులేషన్ పెరిగింది. అంతేగా?

ఎస్. రాజేశ్వరరావు, గుంటూరు.

ప్ర: వై. వి. రావు "పగసాధిస్తా" తర్వాత తీస్తున్న చిత్రంలో హీరో ఎవరు?

జ: విజయలలిత.

రామ్‌చంద్, తాడేపల్లిగూడెం.

ప్ర: ఎంత ఆలస్యమైనా కాగడాకోసం ఓర్పుతో ఎదురుచూసే పాఠకులకు మీరు కృతజ్ఞత చెప్పరెందుచేత?

జ: లేటుగా వచ్చినా అసలు వచ్చినందుకు సంతోషించాలి. వారానికోసారి వస్తుంది ఒక అమ్మాయి నా దగ్గరకు. ఎప్పుడూ లేటుగానే వస్తుంది. ఎదురు చూస్తూనే వుంటాను. తట్టుకుంటాను కూడా. తీరా వచ్చినతర్వాత నేనే కృతజ్ఞత చెప్పుకుంటూ వుంటాను. తప్పదు మరి. ఇంతకీ - నేనేం ఆలస్యం చేస్తున్నాను గనుక యీ మధ్య?

పేరకం హరిగోపాలరావు, విజయవాడ.

ప్ర: "మేరేనామ్ జోకర్"లో "సిమి" నీ పద్మినినీ స్నాన ఘట్టాల్లో దాదాపు నగ్నంగా చూపించాడు రాజ్‌కపూర్. మన వాళ్ళు అలా చూపించలేరు. ఎందువల్ల!

జ: మనవాళ్ళకి నీళ్ళన్నా తడి అన్నా భయం చలి! అందునా శీతాకాలం మరీను. ఇప్పుడు నీళ్ళ గదిలోకి ఎవడు వెళ్ళగలడనుకుని ముడుచుకునే పడుకుంటున్నారు పక్కలో ఆడదున్నా!

(2-వ పేజీ తరువాయి)

విజయవంతమైన చిత్రాలు యితర పాత చిత్రాలు విడుదలచేసి డబ్బు చేసుకున్నారు. పెద్ద బడ్జెట్ చిత్రాలు కలర్ చిత్రాలు నిర్మాణము వలన ఉత్పన్నమయ్యే సంస్థలలోని ఆర్థిక సమస్యలు భవిష్యత్తులో ఎలా ఉంటాయోనన్న పరిశీలన పంపిణీదారులలో కలుగుతున్నది.

ఇందువలన పెట్టుబడులు బాలెన్సు మారుతుందని అంతేగాక బ్లాక్ అండ్ వైట్ చిత్రాలవలెగాక పెట్టుబడి—రాబడి మధ్య ఉండే వ్యవధి పెరుగుతుందని భావిస్తున్నారు. పైగా బ్లాక్ అండ్ వైట్ చిత్రాల ప్రింట్లు ఖర్చు మొత్తం నిర్మాణంలో 20 శాతం ఉంటే కలర్ చిత్రాల ప్రింట్లు ఖర్చు మొత్తం నిర్మాణ ఖర్చులలో 34 శాతము ఉంటుంది. (ఈ అంచనాలు చిత్ర నిర్మాణపు ఖర్చులను బట్టి మారుతుంది) చిన్న బడ్జెట్ చిత్రాల వలన గూడా డిస్ట్రిబ్యూటర్లు కొన్ని సమస్యలు ఎదుర్కొనవలసివస్తున్నది. నిర్మాణపు ఖర్చు పెరిగినందున యీ చిత్రాల నిర్మాతలు ఫైనాన్షియర్స్‌కు నెగిటివ్ హక్కులు యివ్వడం ద్వారా విడుదల సమయంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పరిశ్రమలోనివారు అంటున్నారు.

కలర్ చిత్రాలు, భారీ చిత్రాలు పదర్శనలో మొదటి వారములో ప్రదర్శకులకు తక్కువ అదాయం వస్తున్నందువల్ల ఆ చిత్రాల ప్రదర్శనకు కొంతమంది ప్రదర్శకులు ఉత్సాహము చూపడం లేదు. తక్కువ శాతం లేక మొత్తమునకు ఇవ్వమని కోరుతున్నారు. కలర్ చిత్రాలకు భారీ ఎత్తున నిర్మించే చిత్రాలకూ ఇదొక సమస్యగా పరిణమిస్తున్నది.

దేశంలో పరిణామాలు త్వరితగతిని స్వరూపం తీసుకుంటున్నాయి. దేశ సమస్యల తీవ్రత ప్రభుత్వాన్ని తిరిగి ప్రజల వద్దకు వెళ్ళి నూతనంగా తీర్పు పొందే స్థాయిని చేరుకున్నది. దేశంలో వచ్చే ఈ మార్పుల ప్రభావం ప్రజలపై ఎలా వుంటుంది? సినీ ప్రేక్షకులపై ఫిలిం పరిశ్రమపై ఎలా వుంటుంది? అనేది వేచి చూడాలి. ఏది ఏమైనా పరిశ్రమలో అరాచకం నిర్మాణపు ఖర్చులు తగ్గవలసిన అవసరం ఎంతయినా వుంది. *

కాకినాడలో ఎన్. టీ. ఆర్.

స్టార్ నైట్

కాకినాడలోని కల్చరల్ అసోసియేషన్స్ సంఘటన నిర్మించబూనుకున్న కళామందిరం నిర్మాణ సందర్భంలో కావలసిన ఆర్థిక వసతికిగాను ప్రముఖ నటులు శ్రీ ఎన్. టి. ఆర్. నాయకత్వాన ఫిబ్రవరి 9వ తేదీని "స్టార్ నైట్" ఏర్పాటు చేయడం జరిగింది.

మద్రాసులోనే ఎన్.టి.ఆర్. అధ్యక్షతన యిటీవల పైనిర్ణయం తీసుకోవడం జరిగిందని "సంఘటన" వారు తెలుపుతున్నారు.

శ్రీరామారావుతో బాటు శ్రీ ఎస్. వి. రంగారావు హరనాథ్ శోభన్‌బాబు పద్మనాభం రాజుబాబు అల్లు రామలింగయ్య సత్యనారాయణ ప్రభాకర రెడ్డి ధూళిపాళ చంద్రమోహన్ అంజలీదేని శారద చంద్రకళ సూర్యకాంతం గీతాంజలి సంధ్యారాణి మీనాకుమారి సంగీత దర్శకులు టి.వి. రాజు ప్లేబేక్ ఆర్టిస్టులు శ్రీనివాస్ బాలసుబ్రహ్మణ్యం యీస్టార్ నైట్‌లో పాల్గొంటారని "సంఘటన" వారు తెలియజేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా కలక్టరు శ్రీమాల కొండయ్య రంగరాయ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీసుందర శివరావు వివిధ నటుల అభిమాన సంఘలూ కలసి యీ స్టార్ నైట్ ఆర్గనైజ్ చేస్తున్నారని తెలుస్తోంది.

వస్తున్నది "రైతుబిడ్డ"

లక్ష్మీకళా చిత్ర పతాకం క్రింద—శరవేగంగా నిర్మింపబడుతోన్న "రైతుబిడ్డ" చిత్రం పల్లెసీమ పకృతి సౌందర్యంతో శోభాయమానంగా ముస్తాబవుతోంది. ఇప్పటికి 12 రీళ్ళకు పైగా పూర్తి అయిన ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు జగ్గయ్య రాజనాల సత్యనారాయణ రాజబాబు అల్లు రామలింగయ్య నల్లరామ్మూర్తి వాణిశ్రీ అనూరాధ శాంతకుమారి ఛాయాదేవి ప్రసన్నరాణి ప్రభృతులు నటిస్తున్నారు.

శ్రీ బి. ఏ. సుబ్బారావు లోగడ "పల్లెటూరిపిల్ల" చిత్రాన్ని నిర్మించి ప్రజాదరణను విశేషంగా పొందినటులే—యిప్పుడీ "రైతుబిడ్డ" చిత్రాన్ని తన దర్శకత్వంలో అత్యుత్తమ చిత్రంగా రూపొందిస్తున్నారు.

నేటి సమాజంలో పెరిగిపోతోన్న చిత్రవిచిత్రమైన గడ్డు సమస్యలను ఈ చిత్రకథలో చక్కగా పొదిగారు కథారచయిత శ్రీ జి. బాలసుబ్రహ్మణ్యం. శ్రీ పినిశెట్టి సంభాషణలు. ఒక కూచిపూడి నృత్యగేయానికి సంగీత శిఖామణి శ్రీ ఎస్. హనుమంతరావు పసందైన సంగీత బాణీలను హాయిగొలిపేలా పొదిగారు. ఛాయ జె. సత్యనారాయణ.

జనవరి 5-వ తేదీ నుండి 25-వ తేదీ వరకు జరిగే షూటింగులో ఈ చిత్ర నిర్మాణం పూర్తి అవుతుంది. జనాకర్షణీయమైన ఈ "రైతు బిడ్డ" సాంఘిక చిత్రాన్ని ఫిబ్రవరి నెలాఖరులోగానీ మార్చి నెల మొదటి వారంలోగానీ సమర్పించాలని నిర్మాత శ్రీ కోట్ల వెంకటరామయ్యగారి ఉద్దేశం.

సత్యా స్టూడియోలో నిర్మింపబడుతోన్న యీ చిత్రానికి నిర్వహణ బాధ్యతను శ్రీ మేడా వెంకటరమణమూర్తి నిర్వహిస్తున్నారు.

స్క్రీన్ ప్లే దర్శకత్వం బి. ఏ. సుబ్బారావు.

KAGADA 15—1—71 R. N. 8223/57 Regd. No. M. 7567

కాగడా

ఎవరి కిస్తారు మీా ఓటు? - ఎడిటోరియల్

మేరే నామ్ జోకర్ - ఒక సమీక్ష

కృష్ణకుమారి అభిమానుల ఆక్రందన - లేఖ!

హీరో నాగేశ్వరరావుతో యింటర్వ్యూ

4 పేజీల జవాబులు: తాజా వార్తలు: కార్టూన్స్



Edited and Published by K. Kameswara Sarma at No. 13, Sivaji St., Madras-17. and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers, 7, Nageswara Rao Road, Madras-17.